షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 16 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 27 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 16 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 27 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం


- రాజ్యాంగంతో సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి లక్ష్యాలను అందుకున్నాం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- గత కొన్నేళ్ల నుంచి సమాజంలో అన్ని రంగాల కోసం, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమం గురించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నాం
- పేదలకు ఇండ్లు లభిస్తున్నాయని, దేశంలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పన జరుగుతుంది
- 75 ఏళ్ల సంస్మరణ పోస్టేజ్ స్టాంప్, ఓ నాణెం విడుదల




## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

‘ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది
నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు
పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి
వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు’
కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే






## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందిని రిక్రూట్ చేశాం

- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- ఇది అంతకుముందు దశాబ్దం (20042014) కంటే ఎక్కువగానే ఉందని
- ప్రస్తుతం 12,000 జనరల్ కోచ్‌లు ఉత్పత్తిలో ఉన్నాయి
- రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాలు ఇస్తాం

# స్మార్ట్ వర్క్ చేయండి

## ఉద్యోగులకు సీఎం చంద్రబాబు హితబోధ..



- సాయంత్రం 6 తర్వాత ఆఫీస్‌లో ఉండొద్దు
- తాను కూడా 6 గంటలకే సచివాలయం నుంచి వెళ్లిపోతా
- గతంలో ఎక్కువ గంటలు కార్యాలయంలో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని
- టెక్నాలజీ కారణంగా ఆ అవసరం ఇప్పుడు లేదు
- 6 గంటల తర్వాత ఎవరూ కార్యాలయాల్లో ఉండొద్దనేది ఇప్పుడు తన విధానం

**అమరావతి**

రాజ్యాంగ దినోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ (మంగళవారం) ఏపీ సచివాలయంలో జరిగిన 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. స్మార్ట్ వర్క్ చేయండి... సాయంత్రం 6 తర్వాత ఆఫీస్‌లో ఉండొద్దని సూచించారు. తాను కూడా 6 గంటలకే సచివాలయం నుంచి వెళ్లిపోతానని చెప్పారు. ఉద్యోగులు హార్డ్ వర్క్ వద్దని.. స్మార్ట్ వర్క్ చేయాలని హితబోధ చేశారు. గతంలో ఎక్కువ గంటలు కార్యాలయంలో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ కారణంగా ఆ అవసరం ఇప్పుడు లేదని సీఎం చంద్రబాబు అన్నారు. 6 గంటల తర్వాత ఎవరూ కార్యాలయాల్లో ఉండొద్దనేది ఇప్పుడు తన విధానమని అన్నారు. సచివాలయ ఉద్యోగులతో సహా ఏ ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువ గంటలు కష్టపడాల్సిన పనిలేదని చెప్పారు. స్మార్ట్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. తాను కూడా సచివాలయం నుంచి 6 గంటలకే ఇంటికి వేళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవ - మిగతా3లో



## గజేంద్రసింగ్‌కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం

- గజేంద్రసింగ్ షెకావత్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందన్న పవన్
- తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వ్యాఖ్య
- రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరామన్న పవన్

**ఢిల్లీ**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో ఆయన భేటీ - మిగతా3లో

# 48 గంటల్లో ఏపీలో భారీ వర్షాలు

### 5 రోజుల పాటు వర్షాలు పడతాయని అంచనా
### అన్ని పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ



**విశాఖపట్నం**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారింది. గంటలకు 12 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా పయనిస్తోంది. చెన్నైకు 800 కిలోమీటర్ల దూరంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకతమై ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇది.. ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ బలపడి బుధవారం తుపానుగా మారే అవకాశం - మిగతా3లో


## రఘురామ టార్చర్ కేసులో.. ఆ అధికారి అరెస్ట్

- ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరైన విజయపాల్...
- రఘురామను కస్టడీలో చిత్రహింసలు పెట్టినట్టు విజయపాల్ పై ఆరోపణలు
- ఇప్పటికే పలు దఫాలుగా విచారించిన పోలీసులు
- ముందస్తు బెయిల్ అభ్యర్థనకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

**ప్రకాశం**

డిప్యూటీ స్పీకర్, ఉండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణమరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌ను పోలీసులు ఇవాళ (మంగళవారం) అరెస్ట్ చేశారు. విజయ్‌పాల్ రిమాండ్ రిపోర్ట్‌ను పోలీసులు సిద్ధం చేస్తున్నారు. గుంటూరుకు విజయ్‌పాల్‌ను పోలీసులు - మిగతా3లో





## రష్యా అధీనంలోని అణు ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

- రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తీవ్రం
- 24 గంటల వ్యవధిలో ఐదు సార్లు డ్రోన్ దాడులు జరిగాయన్న రష్యా
- అణు ప్లాంట్ పరిపాలనా భవనం దెబ్బతిందని వెల్లడి

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు

- షెడ్యూల్ విడుదల
- ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- మరో మూడు రాష్ట్రాల్లో మూడు ఖాళీలు
- మొత్తం 6 రాజ్యసభ ఖాళీలకు డిసెంబరు 20న పోలింగ్
- అదే రోజున ఓట్ల లెక్కింపు




### రామ్ గోపాల్ వర్మ ఎక్కడున్నా
# వదిలేది లేదు

- పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్
- పోలీసుల సామర్థ్యంపై స్పందించను..
- “ఆర్జీవీతో పాటు పలువురు నోటీసులు ఇచ్చినా విచారణకు రాకపోవడంపై ఇప్పుడే స్పందించను
- ఈ కేసు విషయంలో పోలీసులను పని చేసుకొనివ్వండి. నా పని నేను చేస్తాను...
- సమోసాల కోసమే వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ .9 కోట్లు ఖర్చుపెట్టారు
- వైసీపీ ప్రభుత్వంలో అసలు బాధ్యత లేదు.
- పారదర్శక లేదు.. జవాబుదారీతనం అసలే లేదు



**ఢిల్లీ**

సెన్సేషనల్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పోలీసులు రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా గాలిస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టుల కేసులో రామ్‌గోపాల్ వర్మ ఒంగోలు రూరల్ పోలీసు స్టేషన్‌లో హాజరుకావాల్సి ఉండగా డుమ్మా కొట్టారు. దీంతో ప్రకాశం జిల్లా పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి వర్మను అరెస్టు చేసేందుకు వెతుకుతున్నారు. అయితే ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా మీడియాతో - మిగతా3లో

# స్మార్ట్ వర్క్ చేయండి

-మొదటిపేజీ తరువాయి

సభలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల గురించి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.

**సవాళ్లను అధిగమిస్తున్నాం..**

రాజ్యాంగం అమలు చేసి 75 సంవత్సరాలు అయినా సవాళ్లను అధిగమించి ముందుకు వెళ్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవంతోపాటు, జనవరి 26ను జరుపుకుంటున్నామని, అయితే రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును కూడా పాటించాలని అన్నారు. భారత రాజ్యాంగం అన్ని మతాలకు, అన్ని ప్రాంతాలకు అందరికి పవిత్రమైన గ్రంథం ఇదని పేర్కొన్నారు.

**వారితో రాజ్యాంగ ప్రయోజనం ఉండదు..**

ప్రపంచంలో ఉండే అన్ని దేశాల రాజ్యాంగాలను అధ్యాయనం చేసి అందులోని బెస్ట్ ప్రాక్టిస్ తీసుకుని దేశానికి రాజ్యాంగం తయారు చేశారని, భవిష్యత్తు సవాళ్లను కూడా ఊహించి రాజ్యాంగంలో పరిష్కారాలు చూపారని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ నుంచి 11మంది రాజ్యాంగ సభలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. సాంఘిక, ఆర్థిక , రాజకీయ న్యాయాన్ని ఆరోజే కల్పించేలా రాజ్యాంగంలో ఉంచారని చెప్పారు. సమానత్వంపై ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ



రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనకు మనం సమర్పించుకుంటున్నట్టు రాశారని చెప్పారు. ఎంతమంచి రాజ్యాంగం ఉన్నా.. అమలు చేస్తున్న వారు చెడ్డవారైతే రాజ్యాంగం వల్ల ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఎంత చెడ్డ రాజ్యాంగం ఉన్నా అమలు పరిచే వ్యక్తులు మంచి వారైతే దాని వల్ల మంచే జరగుతుందన్నారు. ఎవరైనా రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తే దాన్ని కరెక్టు చేసే శక్తి ఓటర్లకు ఉందన్నారు. ఎవ్వరు అయినా రాజ్యాంగాన్ని అతిక్రమించినా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసినా అది రాజ్యాంగ ఉల్లంఘనేనని, గత అయిదేళ్లుగా ఏపీలో కూడా అనేక ఇబ్బందులు వచ్చాయని, రాజ్యాంగాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ప్రాథమిక హక్కులు కాలరాశారని విమర్శించారు. రాజ్యాంగంలో జరిగిన తప్పిదాలు వల్ల కొన్ని దశాబ్దాలు ఇబ్బంది పడతామని చంద్రబాబు పేర్కొన్నారు.

**టెక్నాలజీ వల్ల ఆర్థిక సృష్టి..**

ఆర్థిక సంస్కరణలతో సంపద సృష్టి జరిగిందని.. అయితే ఆ సంపద కిందిస్థాయి వారి వరకూ తీసుకువెళ్లగలగాలనే ఉద్దేశంతో 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించామని కొంత సంపద వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. జీరో పావర్టీ కోసం సంపదను ఉపయోగించుకోవడం అవసరమని, టెక్నాలజీ వల్ల ఆర్థిక సృష్టి సులువు అయ్యిందని.. దీనికి డెమెక్రాటిక్ డివిడెంట్ అడ్వాంటెజ్‌గా ఉందని సీఎం అన్నారు. గత ఐదేళ్లు మర్చిపోదాం అనుకున్నా.. అందరికి గుర్తుండాలని.. నాల్గోసారి సీఎం అయినా ఇంకా పూర్తిగా విధ్వంసానికి గురైన వ్యవస్థను కాపాడటం కష్టంగా ఉందన్నారు. గతంలో ఎక్కువ సమయం పనిచేయాల్సి వచ్చిందని... ఇప్పుడు ఎక్కువ పని కాకుండా స్మార్ట్ వర్కు చేయాలని.. అందుకే సాయంత్రం 6 గంటల తర్వాత మీటింగులను వీలున్నంత వరకూ తగ్గిస్తానని చంద్రబాబు చెప్పారు. చిన్న పిల్లలకు కూడా రాజ్యాంగం పట్ల అవగాహన రావాలని.. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు అందరం దేవుడిని ప్రార్థిస్తామని.. అయితే రాజ్యాంగాన్ని గౌరవించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# రఘురామ టార్చర్ కేసులో.. ఆ అధికారి అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

తరలించనున్నారు. నిన్న(సోమవారం) సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. బెయిల్ రాకపోవడంతో ప్రకాశం ఎస్పీ ఎదుట విచారణకు విజయ్‌పాల్ హాజరయ్యారు. విచారణ తర్వాత విజయ్‌పాల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు సీఐడీ రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్ ఈరోజు హాజరయ్యారు. ఆయనను ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ప్రశ్నించారు. రఘురామను గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు ఆయనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో అప్పుటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆయన మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఈ నెల 13న కూడా విజయ్ పాల్‌ను ఇక్కడే విచారణ జరిపారు. 50 ప్రశ్నలకు ఆయన ముక్తసరిగా సమాధానాలు ఇచ్చారు. 'ఏమో తెలియదు.. గుర్తు లేదు.. మరిచిపోయా' అంటూ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మరోసారి నోటీసులు జారీ చేసి విచారించారు.

**విజయ్‌పాల్‌కు ఎదురుదెబ్బ**

కాగా.. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును విజయ్‌పాల్ ఆశ్రయించారు. అయితే దీనిపై



ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, విజయ్‌పాల్ తరఫు న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. వారి వాదనలు విన్న అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరలే ధర్మాసనం విజయపాల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

**రఘురామకు సుప్రీంకోర్టు బెయిల్...**

అసలు కస్టోడియల్ టార్చరే జరగలేదని, అరెస్టు వ్యవహారంతో విజయ్ పాల్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు విపిపించారు. 2021లో ఘటన జరిగితే మూడేళ్ల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతున్నారని సుప్రీంకోర్టు ధర్మాసనానికి సింఘ్వీ తెలిపారు. ఇప్పటివరకూ ఏ కోర్టూ రఘురామను టార్చర్ చేసినట్లు ధ్రువీకరించలేదని ఆయన చెప్పారు. రఘురామ అరెస్టు కావడంతో సుప్రీంకోర్టే బెయిల్ ఇచ్చి అతన్ని ఆర్మీ ఆస్పత్రికి చికిత్స కోసం పంపించిన తీరును ధర్మాసనానికి ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్ర వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రి వైద్య నివేదిక కూడా ఇచ్చిందని, దానిలో స్పష్టంగా అన్ని అంశాలూ ఉన్నాయని లూథ్ర తెలిపారు.

**రఘురామ న్యాయ పోరాటం..**

2021 నుంచి ఇప్పటివరకూ ఒక్కరోజూ రఘురామకృష్ణరాజు ఖాళీగా కూర్చోలేదని, న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారని సుప్రీంకోర్టుకు ఆయన తరఫు న్యాయవాది సుయోధన్ చెప్పారు. రఘురామను మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టినప్పుడు ఆయన కాళ్లకైన గాయాలను న్యాయాధికారికి చూపగా... ఆ వివరాలను అధికారికంగా నమోదు చేశారని ధర్మాసనానికి సుయోధన్ చెప్పారు. సుప్రీంకోర్టు సూచనలతో స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన సుప్రీంకోర్టుకు వెల్లడించారు. ఇంకా ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లోనే ఉందని రఘురామ న్యాయవాది చెప్పారు. మరోసారి వాదనలు వినిపించేందుకు సిద్ధం కాగా.. మేజిస్ట్రేట్ నమోదు చేసిన వివరాలపై సమాధానం ఉందా? అంటూ విజయ్‌పాల్ న్యాయవాది సింఘ్వీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో కేసు విచారణను సుప్రీంకోర్టు ముగించింది. విజయ్‌పాల్ పిటిషన్ కొట్టివేస్తూ జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరలే ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# రామ్ గోపాల్ వర్మ ఎక్కడున్నా వదిలేది లేదు

-మొదటిపేజీ తరువాయి

పవన్ కల్యాణ్ మాట్లాడారు.

**పోలీసుల సామర్థ్యంపై స్పందించను..**

"ఆర్జీవీతో పాటు పలువురు నోటీసులు ఇచ్చినా విచారణకు రాకపోవడంపై ఇప్పుడే స్పందించను. ఈ కేసు విషయంలో పోలీసులను పని చేసుకొనివ్వండి. నా పని నేను చేస్తాను...పోలీసుల సామర్థ్యంపై నేనేమీ స్పందించను. హెూంశాఖ, లా అండ్ ఆర్డర్ నా పరిధిలో లేదు. మీరు అడగాల్సిందే ముఖ్యమంత్రిని. నేను ఏం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాలి. మీరు చెప్పిన అన్ని అంశాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా. మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని పట్టుకోవడానికి ఎందుకు తటపటాయిస్తున్నారని ఢిల్లీ మీడియా నన్ను అడిగిందని సీఎం చంద్రబాబుకు చెబుతా" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

**సమోసాల కోసం రూ .9 కోట్లు ఖర్చు..**

అదానీ జగన్ ముడుపుల వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని అన్నారు. సమోసాల కోసమే వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ .9 కోట్లు ఖర్చుపెట్టారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో అసలు బాధ్యత లేదు. పారదర్శక లేదు. జవాబుదారీతనం అసలే లేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి శాపాలుగా మారాయని చెప్పారు. జల్ జీవన్ మిషన్ బడ్జెట్ పెంచాలని, కాలవ్యవధి కూడా పెంచాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ని కోరానని అన్నారు.

**ఆ డిజైనింగ్ లోపాలు..**

జగన్ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులను వాడకోలేదన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల నిధులు వినియోగించలేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ తప్పిదాల ఫలాలను ఇప్పుడు అనుభవించాల్సి వస్తోందని చెప్పారు. ఉప రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి, రైల్వే మంత్రిని ఇవాళ(మంగళవారం) కలుస్తానని తెలిపారు. రేపు



ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలుస్తానని అన్నారు. రాష్ట్రంలో పైప్ లైన్లు వేయడంలో డిజైనింగ్ లోపాలు చాలా ఉన్నాయని చెప్పారు. ఇళ్లల్లో మోటార్ పెట్టి నీరు లాగేస్తున్నారని.. ఎత్తు మీద ఉన్నవారికి నీరు అందడం లేదని అన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయని... ఉపరితల జలవనరులు ఉన్నాయి. కానీ డిజైనింగ్ లోపాల కారణంగా నీరు అందరికీ అందడం లేదని చెప్పారు. నీటిని అందించే విషయంలో రూరల్ వాటర్ సప్లై శాఖ కూడా కొంత బాధ్యత వహించాలని పవన్ కల్యాణ్ సూచించారు.

**భారత రాజ్యాంగం ఆదర్శప్రాయం..**

"భారత రాజ్యాంగం ఆదర్శప్రాయం. భారతదేశం పలు మతాలు, సంప్రదాయాలు, ఆచారాల సమాహారం. ఇంతటి భిన్నమైన జనజీవనం మరే దేశంలోనూ కనిపించదు. ఇటువంటి విభిన్నత ఉన్నా... మేమంతా ఒక్కటే అనే భావనతో ఐక్యంగా ఉంచేదే మన రాజ్యాంగం. భారతీయులందరికీ పవిత్ర గ్రంథం. అటువంటి రాజ్యాంగం 75 వసంతాలు పూర్తి చేసుకొని వజ్రోత్సవం జరుపుకుంటున్న శుభతరుణంలో భారతీయులందరికీ నా భక్తి పూర్వక శుభాకాంక్షలు. ఈ వజ్రోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా 'హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్' నినాదంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసిస్తున్నాను. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

**సమాన హక్కులు ..**

"దేశంలోని ప్రజలందరికీ సమాన అవకాశాలు, సమాన హక్కులు కల్పించడం ద్వారా మన రాజ్యాంగం ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. భారత రాజ్యాంగానికి అంబేద్కర్ సారథ్యంలో ఉద్దండులైన 389 మంది తమ మేథోశక్తిని అందజేశారు. రాజ్యాంగ రచన పూర్తి కావడానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు పట్టింది. 1949 నవంబరు 26కి రాజ్యాంగ రచన పూర్తయి ఆమోదం పొందింది. మన రాజ్యాంగంలో 395 అధికరణలు, 8 షెడ్యూళ్లను పొందుపరిచారు. 1950 జనవరి 26 నుంచి మన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆనాటి నుంచి నేటి వరకు దేశానికి దిక్సూచిగా విరాజిల్లుతోంది. రాజ్యాంగ స్ఫూర్తిని దేశంలోని ప్రతి ఒక్కరూ అలవరుచుకుని ఈ దేశ ప్రగతికి శాయశక్తులా కృషి చేయాలి" అని పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

**ఆ నిధులు విడుదల చేయాలి..**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్‌తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 25 లక్షల జనాభాకు 7వేల కిలో మీటర్ల రహదారుల నిర్మాణం చేయాల్సి ఉందని చెప్పారు. కేవలం 9 శాతం ఉన్న జనాభాకు మాత్రమే రోడ్ల నిర్మాణం జరిగిందని అన్నారు. దీనికి ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ బ్యాంకు నుంచి నిధులు ఇప్పించాలని కోరానని తెలిపారు. జగన్ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ నిధులు చెల్లించలేదని మండిపడ్డారు. దీంతో పనులు చేసేందుకు నిర్ణీత సమయం ముగిసిందని తెలిపారు. పనులు నిర్వహిస్తున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు 90 శాతం నిధులు వచ్చేలా చూడాలని అన్నారు. ఒకవేళ నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు నిధులు ఇవ్వలేని పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం 20శాతం నిధులు మంజూరు చేయాలని కోరామని.. కేంద్ర ఆర్థిక మంత్రి సానుకూలంగా స్పందించారని పవన్ కల్యాణ్ తెలిపారు.

## నెల్లూరులో వలపు వల

**నెల్లూరు :** హోటల్‌లో బంధించి, రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఏపీలోని నెల్లూరుకు చెందిన ఈ ప్రేమ జంట వ్యవహారం బెంగళూరులో రచ్చకెక్కింది. ఈ ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు.కోరమంగళ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరుకు చెందిన శివ, మోనిక అనే యువతీ, యువకులు మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. శివ నెల్లూరులో మెడికల్ షాప్ నిర్వహిస్తున్నారు. శివ వద్ద బాగా డబ్బు, బంగారం ఉన్నట్లు భావించిన మోనికలో దుర్బుద్ధి పుట్టింది. డబ్బులు, బంగారం ఎలాగైనా కొట్టేయాలని భావించింది. ప్రేమికుడు శివను కిడ్నాప్ చేసి బాగా డబ్బు, బంగారం వసూలు చేయాలని నిర్ణయించుకుంది. తనకు తెలిసినవారితో కుట్ర పన్నింది.నాలుగు రోజుల కిందట శివకు మోనిక ఫోన్‌చేసింది. తన స్నేహితులు శివను చూడాలని అన్నారని, బంగారు నగలు ధరించి ఇన్నోవా కారులో పెనుకొండకు రావాలని కోరింది. మోనిక మాయ మాటలను నమ్మిన శివ 60 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు.. ఇన్నోవా కారులో పుట్టపర్తి జిల్లా పెనుకొండకు వచ్చాడు.

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు




ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబరు 20వ తేదీన ఉప ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుండగా, అదే రోజున ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఏపీలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలు చేయడంతో రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి.

## 48 గంటల్లో ఏపీలో భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

ఉందని పేర్కొన్నారు. రెండ్రోజుల్లో శ్రీలంక తీరాన్ని తాకుతూ తమిళనాడు వైపు ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రభావంతో 5 రోజుల్లో రాయలసీమ, దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. రానున్న 24 గంటల్లో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో, రానున్న 48 గంటల్లో అన్నమయ్య, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో, ఈనెల 30 నుంచి ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 45 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పోర్టుల్లో అధికారులు ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.

## గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం

-మొదటిపేజీ తరువాయి



కాసేపటి క్రితం ముగిసింది. సమావేశం ముగిసిన అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ... గజేంద్రసింగ్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. గతంలో ఆయన జలశక్తి మంత్రిగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టు కోసం ఎంతగానో సహకరించారని తెలిపారు. ఏపీ పర్యాటక రంగానికి సంబంధించి గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని పవన్ వెల్లడించారు. తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. గండికోటను ఇండియన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని గజేంద్రసింగ్ ను కోరామని చెప్పారు. మరోవైపు పవన్ కల్యాణ్ ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర జలశక్తి మంత్రి, కేంద్ర రైల్వే మంత్రి, కేంద్ర పంచాయతీ శాఖ మంత్రితో భేటీ కానున్నారు. రేపు పార్లమెంట్ లో ప్రధాని మోదీతో సమావేశం కాబోతున్నారు.

## బెజవాడలో కేబుల్ వార్...

**విజయవాడ :** పీలో కేబుల్ వార్ నడుస్తోంది.కేబుల్ వ్యాపారంలో గుత్తాధిపత్యం కొనసాగిస్తున్న సంస్థలు కూడా గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన వెంటనే కేబుల్ వ్యాపారాన్ని దక్కించుకునేందుకు కొందరు పావులు కదిపారు. కోట్లు కురిపించే కేబుల్ వ్యాపారంలో కొందరికి మాత్రమే లాభాలు దక్కుతున్నాయని, కళు చెదిరే ఆదాయం కేబుల్ వ్యాపారంలో లభిస్తోందని గుర్తించిన రాజకీయ నేతలు తమ పరిధిలో కేబుల్ వ్యాపారాన్ని దక్కించుకోడానికి పావులు కదిపారు.ఈ క్రమంలో కొందరు రాజకీయ నాయకులకు ముఖ్యనాయకుల ఆశీస్సులు లభించడంతో విజయవాడలో కేబుల్ వ్యాపారాన్ని హస్తగతం చేసుకోవడం సులువైంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న టీవీ ఛానళ్ల ప్రసారాలపై ఆంక్షలు మొదలయ్యాయి. ఈ క్రమంలో వైసీపీ సానుభూతిపరులు తమ ఆధీనంలో ఉన్న కేబుల్ వ్యాపారాలను కొద్దినెలల క్రితం విడిచిపెట్టారు. విజయవాడ నగరానికి చెందిన ఓ ఎమ్మెల్యే అండదండలతో ఆయన మద్దతుదారులు రెండు కేబుల్ సంస్థలకు చెందిన 50వేలకు పై చిలుకు కనెక్షన్లను చేజిక్కుంచుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవిలో ఉన్న నాయకుడికి చెందిన కేబుల్ టీవీ సంస్థతో పాటు, విజయవాడకు చెందిన దివంగత నాయకుడి అనుచరుడికి చెందిన కేబుల్ వ్యాపారాన్ని వదులుకున్నట్టు ప్రచారం జరిగింది. ప్రభుత్వం మారిన నెలల వ్యవధిలోనే ఈ రెండు సంస్థల నుంచి కేబుల్ కనెక్షన్లను కొత్త వర్గం తమ ఆధీనంలోకి తీసుకుంది.విజయవాడకు చెందిన ప్రజాప్రతినిధి విజయవంతంగా కేబుల్ వ్యాపారాన్ని తన గుప్పెట్లోకి తీసుకోవడంతో నగర శివార్లలోని కృష్ణాజిల్లా ఎమ్మెల్యేకు కూడా కేబుల్ వ్యాపారంపై కన్నుపడింది. ఈ ప్రాంతంలో 60వేలకు పైగా కేబుల్ కనెక్షన్లను దక్కించుకోడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈ ప్రయత్నాలను కేబుల్ వ్యాపారంలో సుదీర్ఘ కాలంగా ఉన్న సంస్థ అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీంతో వివాదాలు మొదలయ్యాయి. కొత్తగా మరో సంస్థ కేబుల్ లైన్లు ఏర్పాటు చేస్తూ పాత వైర్లను కత్తిరించడంతో పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో పోలీస్ కేసులు నమోదయ్యాయి. ఇదంతా పక్కా ప్రణాళికతో జరుగుతోందని సిటీ కేబుల్ ఎండీ సాయిబాబు ఆరోపించారు. ఈ వ్యవహారంపై న్యాయపోరాటం చేస్తామని చెబుతున్నారు.కేబుల్ ప్రసార సంస్థలకు ఏటా కోట్లలో ఆదాయం ఉంటుంది. ఫ్రీ టూ ఎయిర్ ఛానళ్లతో పాటు పే ఛానళ్లను ప్రేక్షకులకు అందించాలంటే అయా సంస్థలు క్యారియర్ ఫీజులను చెల్లిస్తాయి. దీంతో పాటు ప్రసారాలను అందుకున్నందుకు వినియోగదారులు ప్రతి నెల చెల్లిస్తుంటారు. ప్రస్తుతం సెటాప్ బాక్సుల ద్వారా కేబుల్ ప్రసారాలు అందుతున్నాయి. మాస్టర్ సిగ్నల్ ఆపరేటర్ల నుంచి స్థానికంగా ఉండే కేబుల్ ఆపరేటర్లు ఇంటింటికి కేబుల్ వైర్ల ద్వారా ప్రసారాలను అందిస్తుంటారు.ప్రస్తుతం విజయవాడలో ఎమ్మెస్వోలు మొదలుకుని ఆపరేటర్ల వరకు నయానోభయానో లొంగదీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎవరైనా మాట వినకపోతే వారిని రకరకాల ప్రయత్నాలతో దారికి తెచ్చుకునే ప్రయత్నం జరుగుతోంది. ఇలా కేబుల్ వ్యాపారాన్ని కావాల్సిన వారికి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేబుల్ ఆపరేటర్లు ఆరోపిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ ట్రాయ్ ఆధ్వర్యంలో ప్రతి వినియోగదారుడి లెక్కను అయాలో లెక్క చూపాల్సి ఉన్నా చాలామంది కనెక్షన్లను తగ్గించి చూపిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా కూడా భారీగా ఆదాయం దక్కుతోంది. ప్రస్తుతం ఓ వినియోగదారుడు ఆపరేటర్‌కు చెల్లించే నెలవారీ ఛార్జీలతో సగటున రూ.100-150 వరకు లాభం ఉంటుంది. ఎమ్మెస్వోల నుంచి అందే సిగ్నల్‌కు కొంత మొత్తాన్ని చెల్లించినా ఆపరేటర్లకు ప్రతి నెల గణనీయంగా ఆదాయం సమకూరుతోంది. ఈ క్రమంలో కేబుల్ వ్యాపారంలో కొత్తవారిని ప్రవేశపెట్టడంతో పాటు రాజకీయంగా పట్టు సాధించే ప్రయత్నాలు జరుగుతున్నట్టు విజయవాడలో ప్రచారం జరుగుతోంది. కేబుల్ వ్యాపారంలో పట్టు సాధించే క్రమంలో అనైతికంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సిగ్నల్ మార్చే క్రమంలో కేబుల్ కనెక్షన్ల మీద అదనపు కమిషన్ ఆఫర్ చేస్తున్నట్టు చెబుతున్నారు. విజయవాడలో జరుగుతున్న కేబుల్ వార్‌కు రాజకీయంగా బలమైన వ్యక్తుల అండదండలు పుష్కలంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఫలితంగా పోలీసులు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మంత్రి నారాయణ వర్సెస్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ?

రాజకీయ కాక రేపుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యలు

రూరల్ నియోజకవర్గంలో

బలవంతపు పన్ను వసూళ్లకు పాల్పడితే ఒప్పుకోను

ఎమ్మెల్యే చట్టం, కమిషనర్ చట్టమో కాదు

మున్సిపల్ చట్టం ప్రకారం పని చేయండి

అధికారులకు కోటంరెడ్డి సూచన



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 26)

నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని 26 డివిజన్లు కు సంబంధించిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పై నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో నగర కమిషనర్ సూర్యతేజతో సహా అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ పరిధిలో కార్పొరేషన్ సిబ్బంది ఇళ్ల పన్ను బలవంతపు వసూళ్లకు పాల్పడవద్దని, తాను కోటీశ్వరుల వైపు మాట్లాడనని పేద మధ్యతరగతి ప్రజల వైపున మాట్లాడుతానని కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రజలకు జనన, మరణ ధృవీకరణ పత్రాల మంజూరు విషయంలో ఆలస్యం చేయవద్దని, రూరల్ నియోజకవర్గంలో రోడ్ల పై 1700 గుంతలు ఉన్నాయని, ఇప్పటి వరకు 65 గుంతలు పూడ్చారని, ఇంకా 1600 పైన గుంతలున్నాయని, అవి కూడా పూడ్చి రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో మంజూరైన పనుల్లో 90 శాతం పనులు జరుగుతున్నాయని, మిగిలిన 10 శాతం పనులు కూడా మొదలు పెడతారని తెలియజేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి గతవారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి పొంగూరు నారాయణ నగరంలో ఇళ్ల పన్ను బకాయిలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వాటిని వేగంగా వసూలు చేయాలని, పన్నులు సక్రమంగా చెల్లిస్తేనే నగరం అభివృద్ధి చేసుకోగలమని, అధికారులు పన్ను వసూళ్లలో వేగం పెంచాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ ఇప్పుడు శ్రీధర్‌రెడ్డి అదే మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశంలో రూరల్ నియోజకవర్గ పరిధిలో ఇళ్ల పన్ను వసూళ్లలో ప్రజలను బలవంత పెట్టవద్దని నోటీసులు ఇచ్చి వారికి కొంత సమయం ఇవ్వాలని, అలా కాదని మున్సిపల్ అధికారులు తమ సొంత నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. మున్సిపల్ చట్టం (తరువాయి 4లో...)

# సీఐడీ విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్ విజయ్‌పాల్ అరెస్టు


రఘురామను కస్టడీలో చిత్రహింసలు పెట్టినట్లు విజయ్‌పాల్ పై ఆరోపణలు

ఇప్పటికే పలు దఫాలుగా విచారించిన పోలీసులు

ముందస్తు బెయిల్ అభ్యర్థనకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

అరెస్టును ధృవీకరించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 26)



మాజీ ఎంపీ, ప్రస్తుత ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టిన కేసులో నిందితుడిగా ఉన్న సీఐడీ విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్ విజయ్‌పాల్ ను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. విజయ్‌పాల్ మంగళవారం ఉదయం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఎదుట విచారణకు హాజరయ్యారు. గతంలో మాదిరిగానే విచారణకు సహకరించకుండా, తనకు ఏమీ తెలియదని, గుర్తు లేదని పొంతన లేని సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. ఉదయం 11 గంటల నుంచి విచారించిన పోలీసులు రాత్రి 9 గంటల సమయంలో అరెస్టు చేశారు. ఇప్పటి వరకు ఆయన కోర్టుల ద్వారా అరెస్టు నుంచి రక్షణ పొందుతూ వచ్చారు. రఘురామకృష్ణరాజు పై కస్టోడియల్ హింస కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ విజయ్‌పాల్ తొలుత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు కేసు కొట్టి వేయడంతో సుప్రీం కోర్టులో లీవ్



పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటీషన్‌ను కూడా సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ఆయన ఇవాళ ప్రకాశం జిల్లా పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. సుదీర్ఘ విచారణ తర్వాత అరెస్టు చేసినట్టు ఎస్పీ దామోదర్ అధికారికంగా ప్రకటించారు. విజయ్‌పాల్ రిమాండ్ (తరువాయి 4లో...)

# అంబేద్కర్ కలలుగన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యం

ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 26)

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వెలగపూడి సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 75 ఏళ్ల క్రితం ఇదే రోజున రాజ్యాంగం ఆమోదం పొందింది. రాజ్యాంగం అనేది మంచి వ్యక్తుల చేతిలో ఉంటే మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. చెడు వ్యక్తుల చేతిలో ఉంటే చెడు ఫలితాలు ఇస్తుందన్న అంబేద్కర్ మాటలు చంద్రబాబు, జగన్ పాలనకు అద్దం పడుతోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం ప్రతిరోజు అవమానానికి గురైందన్నారు. జగన్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, చట్టాలను దిక్కరించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. అందుకే ప్రజలు రాతియుగం నాటి రాక్షస పాలనకు (తరువాయి 4లో...)

# సంచలనం సృష్టించిన వివాహిత దారుణ హత్య

రంగంలో దిగిన పోలీస్ జాగిలం బృందం

భయభ్రాంతులవు చున్న ప్రజలు

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, నవంబర్ 26)



నేరాలకు ఎటువంటి కారణాలు కనిపించక పోయినా సినిమా ఫక్కీలో గ్రామీణ ప్రాంతాలలో సైతం చోటు చేసుకున్న నేరాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. సింగరాయకొండ పోలీస్ సర్కిల్ పరిధిలో రైల్వే స్టేషన్‌లను కేంద్రంగా చేసుకుని నేరస్తులు తమ పథకాన్ని అవలీలగా అమలు చేస్తూ ప్రాణాలు తీసన సంఘటనలు పోలీసులకు కునుకు లేకుండా చేస్తున్నాయి. టంగుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతంలోని వాణీ నగర్‌లో నివాసం ఉంటున్న బొడ్డపాటి హైమావతిని గుర్తు తెలియని వ్యక్తులు పథకం ప్రకారం దొంగతనానికి వచ్చి ఇంట్లో ఉన్న ఒంటరి మహిళ పై దాడి చేసి హత్యకు పాల్పడి ఇంట్లో దోపిడీ చేసి పారి పోయిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. భర్త డ్రైవర్ గా జీవితం గడుపుతూ రెండు రోజుల క్రితం దూర ప్రాంతం వెళ్ళాడని తెలుస్తుంది. దూరంగా ఉండడంతో రెండు రోజులుగా ఒంటరిగా ఉన్న తన భార్యతో మాట్లాడాలని ప్రయత్నం చేసినా స్పందన లేక పోవడంతో దగ్గరలో ఉన్న ఆమె కూతురు వచ్చి ఇంట్లో పరిశీలిస్తే హత్యకి గురైన దృశ్యం కనిపించిందని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. (తరువాయి 4లో...)



# మీరు ఎన్ని కేసులు పెట్టినా అదరను బెదరను

- కేసులు పెట్టి మీరు ఎంత బెదిరిస్తే నేను ప్రభుత్వాన్ని అంత ప్రశ్నిస్తా

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)



కేసులు పెట్టి బెరించాలని చూస్తే నేను మీ కేసులకు బెదిరేవాడిని కాదు అని రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని అరాచక కార్యక్రమాలు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నాయని ప్రశ్నించే గొంతుక నొక్కడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన వైసిపి క్యాంపు కార్యాలయంలో పెద్దారవీడు పోలీసులు ఆయనపై 41/ఏ నమోదు చేసినట్లు నోటీసులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఎటువైపు వెళుతుందో అర్థం కావడం లేదన్నారు. సమస్యలపై అక్రమాలపై ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. రాజ్యాంగబద్ధంగా శాసనసభ్యులు తాను గెలుపొందానని ప్రశ్నించడం తమ హక్కు అన్నారు. ప్రజల సమస్యలపై జరుగుతున్న అవినీతిపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఇటువంటి రాజకీయం ఎవరు చేయరన్నారు. ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి (తరువాయి 4లో...)

## సంచలనం సృష్టించిన వివాహిత దారుణ హత్య



హత్యకు గల కారణాలు ఏమిటి, దోపిడీకి దారితీసిన పరిస్థితి పై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒంటరి మహిళ దారుణ హత్య సంఘటనతో ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాలతో ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సిఐ చావా హాజరత్తయ్య రంగంలో దిగి ప్రత్యేక డాగ్ స్క్వాడ్ బృందాలను రంగంలో దించారు. సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి వాసన పట్టిన జాగిలం హత్యకు కారకులైన వారిని కనుగొనే ప్రయత్నం చేపట్టింది. ఈ సంఘటన గ్రామంలో సంచలనం కలిగించింది.

## అంబేద్కర్ కలలుగన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యం



చరమగీతం పాడి ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాజ్యాంగ ఆశయాలకు, ప్రజాకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యమన్నారు.

## మంత్రి నారాయణ వర్సెస్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ?



ప్రకారమే పోవాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో నెల్లూరు నగర ఎమ్మెల్యే, మంత్రి నారాయణ ఆదేశాలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా పెద్ద చర్చనీయాంశంగా మారాయి.

# మీరు ఎన్ని కేసులు పెట్టినా అదరను బెదరను



ప్రభుత్వం ఎన్నికల అనంతరం ఏ రు దాటాక తెప్ప తగలేసే ప్రవర్తిస్తుందన్నారు. అవినీతి అక్రమాలు అత్యాచారాలలో అధికారి ప్రభుత్వం ప్రథమ స్థానంలో నిలిచి చరిత్రలో గుర్తింపు పొందిందని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి కార్యక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు నమోదు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు కూడా ఇచ్చిన హామీలు ఎక్కడ అని అడిగే పరిస్థితిలో ఉన్నారని ఇలా నాయకులపై వైకాపా సానుభూతిపరులపై కేసు నమోదు చేస్తే ప్రజలు సైతం భయాందోళనలకు గురై ప్రశ్నించర నే ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఒక్కసారి అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆలోచించుకోవాలని ఇలా మేడం కోసం ధోరణిలో రాజ్యాధికారాన్ని చేపట్టిన ప్రభుత్వాలుకూలిపోయిన పరిస్థితిని గుర్తు చేసుకోవాలన్నారు. హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన ప్రభుత్వం ఆ హామీలు అమలు చేసే దిశగా అధికారాన్ని నిర్వహించాలని అలా కాక కేసులు నమోదు చేస్తూ ప్రజల దృష్టిలో దోషులుగా నిలిచిపోతారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పనితీరు ఎలా ఉందంటే ఆ పార్టీకి చెందిన మురారి పల్లెకు చెందిన నాయకుడు ఉచితంగా మంచినీళ్లు సరఫరా చేస్తుంటే ట్యాంకర్ పై తాను అభిమానించే నాయకుడు రవీంద్ర ఫోటో ఉందనే నెపంతో ఓర్వలేక ట్యాంకర్‌లో విషం కలిపారన్నారు. ఈ విషయమై ఆ నాయకుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఆ నాయకుడిని చిత్రహింసలు పెట్టించిన నాయకుడు ఎవరిని ప్రశ్నించారు. అలాగే నాలుగు రోజుల క్రితం ఆ పార్టీకి చెందిన ఒక కార్యకర్త సాక్షాత్తు ఎన్టీఆర్ విగ్రహానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం నియోజకవర్గ ప్రజలు మరువరన్నారు. తమను ఇంచార్జ్ మోసం చేస్తున్నారని బహిరంగంగా ఆరోపించిన విషయం ఎవరైనా మరుస్తారా అంటూ ప్రశ్నించారు. తనతో పాటు నియోజకవర్గంలో పలువురు పోటీ చేశారని, కానీ ప్రజలకు జరుగుతున్న అవినీతి పై ప్రశ్నిస్తున్నాను అన్న నెపంతో తనపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికి తన పై ఐదు కేసులు నమోదు చేశారని, ఇది ఆరవదన్నారు. దోర్నాల నుండి కూడా మరో కేసు నమోదు అయ్యిందని పోలీసు వర్గాలు తెలిపినట్లు ఆయన తెలియజేశారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా తాను బెదిరేది లేదని, ప్రజలు తమ వైపు ఉన్నారని, తాను ప్రశ్నిస్తూనే ఉంటానని ఎమ్మెల్యే తాటిపర్తి అన్నారు.


# సీఐడీ విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్ విజయ్‌పాల్ అరెస్టు

రిపోర్టును సైతం పోలీసులు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆయన్ను ఇవాళ రాత్రి ఒంగోలు ఎస్పీ కార్యాలయంలోనే ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం గుంటూరుకు తరలించనున్నారు.

**కేసు పూర్వాపరాలను ఒక సారి పరిశీలిస్తే....**

2021లో అప్పటి ముఖ్యమంత్రి జగన్ పై రఘురామకృష్ణరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయన పై సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని రఘురామ నివాసం నుంచి ఆయన్ను బలవంతంగా గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించారు. ఆ రోజు రాత్రి కస్టడీలో తన పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి హత్యాయత్నానికి పాల్పడ్డారని రఘురామ ఈ ఏడాది జూలై 11న గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి సీఎం జగన్‌తో పాటు నాటి సీఐడీ చీఫ్ పీవీ సునీల్ కుమార్, నిఘా విభాగం అధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ అదనపు ఎస్పీ ఆర్ విజయ్‌పాల్, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభావతి, తదితరుల పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న విజయ్‌పాల్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దీంతో అక్టోబరు 1న ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు చర్యలు తీసుకోవద్దని సూచించింది. సోమవారం ఆ పిటిషన్ పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం విజయ్‌పాల్ పిటిషన్‌ను కొట్టివేసింది.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మొదటిగా విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. తరువాత రాజ్యాంగ ఆవశ్యకతను అధ్యాపకులు, ప్రిన్సిపల్ విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి గోపిచంద్ ప్రకాష్, ఉపాధ్యాయలు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఘనంగా మాగుంట సుబ్బరామన్న జయంతి వేడుకలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

ఒంగోలులో ఈ నెల 26వ తేదీన స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డిగారి 77వ జయంతి వేడుకలు మాగుంట అభిమానులు ఘనంగా నిర్వహించినారు. ఉదయం రాంనగర్ 2 వ లైనులోని మాగుంట కార్యాలయంలో స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి చిత్ర పటానికి పుష్పమాలంకరణ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వచించారు. పిదప అభిలాష్ హోటల్ సెంటర్ వద్ద, రైల్వే స్టేషన్ రోడ్డులో స్టేట్ బాంక్ వద్ద, అద్దంకి బస్టాండు సెంటర్‌లో నున్న స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహాలకు పుష్పమాలంకరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి, సుబ్బరామన్న మనవడు మాగుంట సుబ్బరాంబాబు, ఎన్ లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ ఒంగోలు మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, ఏయంసి మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం, మారెళ్ళ వివేకానంద, గొర్రెపాటి శ్రీనివాసరావు, డిసియంఎస్ మాజీ అధ్యక్షులు, బెల్లం సత్యనారాయణ, ఒంగోలు సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాదు, జిల్లా పశు గణాభివృద్ధి మాజీ అధ్యక్షులు కుప్పా రంగనాయకులు, కార్పోరేటర్ నాగభూషణం, పసుపులేటి శ్రీనివాసరావు, చింతపల్లి గోపి, ఎద్దు శశికాంత్ భూషన్, డాక్టర్ గుర్రాల రాజ్ విమల్ , కుమారస్వామి, పాలపర్తి శ్రీనారెడ్డి, ఇడమకంటి మల్లికార్జునరెడ్డి, అయినాబత్తిన కిట్టు, సయ్యద్ ఇస్మాయిల్, సుబ్బయ్య, ఆత్మకూరి బ్రహ్మయ్య, కాకుమాను సాగర్, కొర్రపాటి శ్రీనివాసరావు, విసి రెడ్డి, గోగినేని రామారావు, పెళ్లూరు శ్రీను, కాశిరెడ్డి , చిలకపాటి కృష్ణయ్య, గురుబ్రహ్మం, చిలిపి శ్రీనివాసరెడ్డి, షేక్ అన్సర్ బాషా, వీరవల్లి వీరశేఖర్, డీలర్ వెంకటేశ్వర్లు, రావూరి పద్మజ, నాళం నరసమ్మ, కుమారి అనిలాకుమారి, చెరుకూరి ఆదిలక్ష్మి, పాకనాటి శ్రీలక్ష్మి సీత, అనంతమ్మ, రెడ్డెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడేది కూటమి ప్రభుత్వమే

### ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్
### జగన్ ప్రభుత్వంలో ఐదుగురు డిప్యూటీ సీఎంలు
### కూటమి ప్రభుత్వంలో ఒక్కరే
### దేశ చరిత్రలో పిఎసి చైర్మన్ పదవి ప్రతిపక్షాలకిస్తారు
### కానీ కూటమి ప్రభుత్వం అధికార పార్టీ తీసుకుంది





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 26)

75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాలతో నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు మంది డిప్యూటీ సీఎం లకు దక్కిన గౌరవాన్ని ఈ కూటమి ప్రభుత్వంలో ఒక్కరే అధికార వ్యామోహంతో కొట్టేశారు,ఇది రాజ్యంగా విరుద్ధం కాదా..గత వైసీపీ ప్రభుత్వం లో బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఐదు మందికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి గౌరవిస్తే కూటమి ప్రభుత్వం ఒకరికి ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది.గత వైసీపీ ప్రభుత్వం లో కేబినెట్ లో ఐదు మంది దళితులకు మంత్రి పదవులు కల్పిస్తే కూటమి ప్రభుత్వంలో కేబినెట్ లో ఇద్దరు దళితులకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చారు.అధికార పక్షంలోని వ్యక్తికి పీఏసి పదవి ఇస్తున్నారు అంటే ప్రజాపద్దుల నుండి నిర్వహించే బాధ్యతల నుండి ప్రజలను దూరం చేస్తున్నారు.ప్రజలవైపున నిలబడి మాట్లాడే ప్రతిపక్షాన్ని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం ప్రజలందరూ గమనించాలి.ఎందుకు ఈ పదవి ఇవ్వకుండా చూశారు అంటే ఈ దేశంలో బయటపడ్డ స్కామ్ లు అన్ని బోఫోర్స్ కుంభకోణం కామన్ వెల్త్ గేమ్స్ కుంభకోణం 2జి స్పెక్టర్ కుంభకోణం కోల్డ్ మైన్స్ కుంభకోణం,హర్షత్ మెహతా కుంభకోణాలూ బయట పెట్టింది పిఏసి మాత్రమే అనేది చరిత్ర.చిన్న సాధారణ దళిత కుటుంబం నుండి వచ్చి ఒక ఎమ్మెల్యేగా మాట్లాడుతున్నాను అంటే అది రాజ్యాంగం నాకు కల్పించినటువంటి హక్కు రాజ్యాంగం ఇచ్చిన గొప్ప అవకాశం రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తి. కూటమి ప్రభుత్వం వచ్చినాక ఎక్కడ చూసిన రాజ్యాంగ ఉల్లంఘనలు చేస్తూ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ వారి హక్కులను కాలరాస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ ఏ జైలు చూసిన ఒక పార్టీకి సంబంధించిన వ్యక్తులతో నింపేస్తుంటే ఇదా రాజ్యాంగాన్ని మీరు గౌరవించేది ఇదేనా మీకు ఉన్నటువంటి చిత్తశుద్ధి. మీ పార్టీకి సంబంధించిన వ్యక్తి ఎక్కడ ఎన్టీఆర్ బొమ్మకి ఉరి వేసుకొని ఆత్మహత్య యత్నం చేశాడు అంటే ఎంత రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుందో అర్థం అవుతుంది,ఈ రాజ్యాంగం కొందరికోసమే అందరికోసం కాదు అనే విధంగా ఈ రాజ్యాంగం కొన్ని మతాలకోసమే అందరికోసం కాదు అనే విధంగా కులాలని మతాలని రెచ్చగొట్టి చిచ్చు పెట్టి మంటల్లో చలి కాసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిరణ్ గౌడ్, జడ్పిటిసి విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి ఒంగోలు మూర్తిరెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, సింగా ప్రసాద్, నియోజకవర్గంలో ఉన్న పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# కనిగిరిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 26)
కనిగిరి నియోజకవర్గంలో స్థానిక అంబేద్కర్ విగ్రహముకు పూలమాలవేసి 75వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఎంఆర్పిఎస్ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ , కనిగిరి నియోజకవర్గ కో ఇన్చార్జ్ జేపీ రాజు మాదిగ, కనిగిరి మండల అధ్యక్షులు బలసాని తిరుపాల్ ఉపాధ్యక్షులు ఇంటూరి కిరణ్ , వెలిగండ్ల మండల అధ్యక్షులు రాజు మాదిగ వీరి ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ 75వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతీయులకు ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘనత ఆ మహనీయులకే దక్కుతుందని, ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదివి ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి కుంట డేవిడ్ మాదిగ, వంగిపోరపు జీవయ్య మాదిగ, రావినూతల యేసు రత్నం మాదిగ, పరిష పోగు భాస్కర్ మాదిగ ,పరిష పోగు రమేష్ బాబు, ఏలియా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యాంగం ప్రజలకు రక్షణ గోడ







(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 26)
రాజ్యాంగం ప్రజలకు రక్షణ గోడ లాంటిదని ప్రధానోపాధ్యాయుడు రసూల్ బేగ్ వ్యాఖ్యానించారు. స్థానిక పార్కు వీధి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయగా, ప్రధానోపాధ్యాయుడు రసూల్ బేగ్ మాట్లాడుతూ పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛ, సమానత్వం, హక్కులను కల్పిస్తూ సామాజిక, ఆర్థిక బేధాలు, వివక్ష లేకుండా ప్రజలను సంఘటితం చేయడంలో రాజ్యాంగానిది కీలక పాత్ర అంటూ భారత రాజ్యాంగ విశిష్ఠతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రహమత్, అమినాభి, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రెండు రాకెట్ ప్రయోగాలకు ఇస్రో సిద్ధం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 26)
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వచ్చేనెల ఇస్రో రెండు రాకెట్ ప్రయోగాలను చేపట్టనుంది. డిసెంబర్ 4న పి ఎస్ ఎల్ వి సి 59, డిసెంబర్ 24న పిఎస్ఎల్వి సి 60 రాకెట్లను ఉపయోగించడానికి సిద్ధమవుతోంది. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శ్రీహరికోట లోని ప్రయోగ వేదిక సంబంధించిన మొబైల్ సర్వీస్ టవర్, ఇంటిగ్రేషన్ బిల్డింగులు రాకెట్ కు సంబంధించి పనులు జరుగుతున్నాయి.

# బీసీలకు ఆర్ కృష్ణయ్య క్షమాపణ చెప్పాలి

## 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)
బీసీలకు ఆర్ కృష్ణయ్య క్షమాపణ చెప్పాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బీసీల ఉద్యమ నాయకుడిగా చెప్పుకుంటూ బీసీలను రాజ్యాధికారానికి దూరంగా పెడుతున్న అవకాశవాది ఆర్ కృష్ణయ్య చర్యలను ఖండిస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రి అనగానే చంద్రబాబు నాయుడు బీసీలకు దేవుడు అని అన్నాడు. అది అయిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి మిర్యాలగూడలో పోటీ చేసి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని పొగిడాడు. అక్కడ ఓడిపోయిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని జగన్మోహన్ రెడ్డిని పొగుడుతూ బీసీలకు రాజకీయంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని పొగిడాడు. పొగిడిన దానికి కానుకగా జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ సీటు కేటాయించారు. రాజ్యసభ సభ్యుడు అయిన తరువాత 2024 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో ఇక లాభం లేదు అని ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీతో చీకటి రాజకీయం చేస్తూ మరో పదవి కొరకు ప్రయత్నం చేస్తున్న ఆర్.కృష్ణయ్యని బీసీ ఉద్యమ నాయకుడని ఎలా అనాలన్నారు. కనీసం తన కులాన్ని కూడా ఎవరికీ చెప్పడు కొందరికి యాదవ కులం అని చెప్తాడు. మరికొందరికి గౌడ కులం అని చెప్తాడు . ఇలాంటి వ్యక్తి బీసీలకు చేసినది ఏమిటి అని ప్రశ్నించారు . అన్ని రాజకీయ పార్టీ దగ్గర పైరవీలు చేస్తూ అన్ని రకాలుగా లాభం పొందుతున్నటువంటి బీసీల ద్రోహి ఆర్ కృష్ణయ్య అని అన్నారు. ఇతను గురించి లోతుగా తెలుసుకుంటే చాలా భయంకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. నయీమ్ తో కృష్ణయ్యకి సంబంధాలు ఉన్నాయని, గతంలో పత్రికల్లో వార్తలు వచ్చాయి అంటే దాని అర్థం మాఫియా డానులతో కలిసి ఏం చేశాడు అనేది ఆలోచించాలన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతుంటే బీసీలను రాజ్యాధికారం వైపు నడిపించవలసింది పోయి అగ్రకుల పార్టీల దగ్గర ఊడిగం చేస్తూ పదవులు పొందుతూ బీసీ ఆత్మగౌరవ ఉద్యమాన్ని తన వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్న ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. తెలుగు రాష్ట్రాలలో బీసీ ఉద్యమ నాయకుడిగా చలామణి అవుతూ బీసీలను రాజ్యాధికారానికి దూరంగా నెట్టుతున్న వ్యక్తి కూడా ఆర్ కృష్ణయ్య అని అన్నారు. ఎంతో కొంత రాజకీయ చైతన్యం వస్తుంటే ఆ చైతన్యాన్ని రాజ్యాధికారం వైపు తీసుకుపోకుండా అగ్రకుల పార్టీల దగ్గర తాకట్టు పెడుతూ కాలం గడుపుతున్నాడు. ఇలాంటి వ్యక్తులను అన్ని రకాలుగా ఎండగట్టకుండా ఉంటే బీసీలకు రానున్న రోజులలో ప్రమాదకరంగా తయారవుతాడు. నేడు తెలుగు రాష్ట్రాల్లో బీసీలు సొంతంగా రాజకీయంగా ఎదగాలని అందుకొరకు రాజకీయ పార్టీ అవసరమని గుర్తించి భారత చైతన్య యువజన పార్టీని స్థాపించిన రామచంద్ర యాదవ్‌కి ఆర్ కృష్ణయ్య , ఎందుకు సపోర్ట్ చేయట్లేదు. ఆర్ కృష్ణయ్య సపోర్ట్ చేసిన చెయ్యకపోయినా బీసీల ద్రోహి గానే మిగిలిపోతారని శ్రీనివాసులు అన్నారు. గత ఎన్నికలలో అనుకోకుండా రాజకీయంగా ఎనుకుబడిన భారత చైతన్య యువజన పార్టీ రానున్న ఎన్నికలలో రామచంద్ర యాదవ్ నాయకత్వంలో పెను మార్పులు సృష్టించబోతుందని, ఈ మార్పులో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ కాపులు అగ్రకుల అభ్యుదయ వాదులు అందరూ సహకరించాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. బీసీ ద్రోహుల పట్ల బహుజనులు జాగ్రత్తగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో బీసీలు రాజ్యాధికారంలో అగ్రస్థానంలో ఉండే విధంగా ప్రయత్నం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కమలా కాన్సెప్ట్ స్కూల్లో 75వ రాజ్యాంగ దినోత్సవం




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)
మార్కాపురం పట్టణం నందు గల కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు 75 రాజ్యాంగ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమల విద్యాసంస్థల కరస్పాండెంట్ వైస్ చైర్మన్ పెనుగొండ పవన్ కుమార్ ,కమలా కాన్సెప్ట్ హెడ్మాస్టర్ మద్దికుంట్ల పెద్ద పుల్లయ్య భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని, దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని, ప్రాథమిక విధులు, హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి బాధ్యతగల పౌరులుగా ఈ సమాజంలో మెలగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా హెడ్మాస్టర్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తతో మెలగాలని పాఠశాల స్థాయి నుంచి దేశభక్తి రాజ్యాంగం పట్ల అవగాహన అలవర్చుకోవాలని సూచించారు అనంతరం విద్యార్థులు 75వ రాజ్యాంగ దినోత్సవంనకు గుర్తుగా 75 అనే సంఖ్య మరియు రాజ్యాంగ పుస్తకం ఆకారంలో నిలుచున్నారు. తర్వాత దాదాపు 500 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు పట్టణంలోని నాలుగు ప్రధాన వీధులు గుండా ర్యాలీని నిర్వహించి ,వందేమాతరం, భారత మాతాకీ జై అంటూ నినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం ఔన్నత్యాన్ని గురించి తెలియజేసి మరియు వివిధ రాష్ట్రాల ఆచార సాంప్రదాయ దుస్తులతో అలరించారు పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఎలక్షన్ నందు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క పాఠశాల విద్యార్థి నాయకుని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు విద్యార్థి , విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# స్వీట్ కార్నర్‌లు, బేకరీ షాపులు తనిఖీ చేసిన మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 26)
బేకరీలల్లో, స్వీట్ కార్నల్లో యదేచ్ఛగా రంగులతో కూడిన నాసిరకం ఆహారం పదార్థాలు ప్రజలకు అందజేసినట్లయితే ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని పలు స్వీట్స్ షాపులు,బేకరీలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో రంగులతో కూడిన శుభ్రత లేని ఆహార పదార్థాలు తిని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని,ఆహార పదార్థాల్లో కల్తీ జరిగినట్లయితే ప్రయోగశాలకు పంపించి పరీక్షలు చేయడం జరుగుతుందని యజమానులుకు సూచించారు.ఆహార పదార్థాల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించనట్లయితే ప్రభుత్వ పరంగా చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బేకరీ, స్వీట్ షాపుల యజమానులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించినట్లయితే ప్రభుత్వపరమైన చర్యలు తీసుకొని జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)
డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ భవనంలోనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి డి జె ఎఫ్ జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి జె ఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ దేశ మనుగడ ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు.రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఆదేశ సూత్రాలు ద్వారా ప్రభుత్వాల నిర్వహణ ప్రజల హక్కులు కాపాడబడుతున్నాయన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు, వాక్ స్వాతంత్ర హక్కు, ఆస్తి హక్కు ఇలా ఎన్నో హక్కుల ప్రజలు పొందుతున్నారన్నారు. అనేక దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లిఖిత రాజ్యాంగాన్ని అందించారన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారకంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. అంబేద్కర్ ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని వారి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నూకతోటి రవికుమార్, బి. శ్రీనివాసరావు, ఎల్. రాజు, ఒంగోలు డివిజన్ ఉపాధ్యక్షులు ఉబ్బా అశోక్ నాయకులు నూకతోటి శరత్ బాబు, జోగి శ్రీనివాసరావు,రాంజీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# అంబేద్కర్ రాజ్యాంగం దేశానికి దిక్సూచి

## 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమంలో దళిత నేత నీలం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

అంబేద్కర్ రాజ్యాంగం భారత దేశానికి దిక్సూచి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగ 75వ ఆమోద దినోత్సవ కార్యక్రమం సందర్భంగా స్థానిక నీలంపాలెం వద్ద మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నీలం నాగేంద్రం మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో 10దేశాల రాజ్యాంగాలను సంగ్రహించి అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందిన భారత దేశ పరిపాలనకు అవసరమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్‌కి ఆనాటి ప్రధాని నెహ్రూ మంత్రి మండలి అప్పగించిందన్నారు. విభిన్న సంస్కృతులు, కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలు కలిగిన భారతీయులందరికి సమాన అవకాశాలు హక్కులు గల రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారన్నారు. 2 సంవత్సరాల 11నెలల 18 రోజుల పాటు కష్టించి రాజ్యాంగ ప్రతిని 1949నవంబర్ 26వ తేదీన ఆనాటి ప్రభుత్వ పెద్దలకు అందించారన్నారు. ఆరోజునే అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవమని నేడు జరుపుకుంటున్నామన్నారు. సరిగ్గా 2నెలల తరువాత అనేక అభ్యంతరాలు తోసిపుచ్చుకుని 1950 జనవరి 26వ తేదీన అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. ఈరోజునే రిపబ్లిక్ డే లేదా గణతంత్ర దినోత్సవమని భారతదేశ వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు జరుగుతున్నాయన్నారు.

అయితే రిపబ్లిక్ డే జరుపుతున్న భారత ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం విస్మరించిందాన్నారు. 2015వ సంవత్సరంలో అప్పటి ప్రధాని మోడీ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు జరపాలని నిర్ణయించి భారత దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నారన్నారు. కుల, మత, లింగ వివక్ష లేకుండా పేద,ధనిక వివక్ష లేకుండా నిరక్షరాసులు మేధావులు అనే తేడా లేకుండా భారత దేశ పౌరులందరికి ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రజాస్వామ్య పరిరక్షకుడు అంబేద్కర్ మాత్రమే అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్య ఎన్నికల ద్వారానే అధికార మార్పిడి జరిగుతున్నదే గాని సైనిక తిరుగుబాట్లు మిలిటరీ పాలనలు భారత దేశంలో లేవన్నారు. అందుకే అంబేద్కర్ రాజ్యాంగం భారత దేశపాలనకు దిక్సూచి అని నీలం నాగేంద్రం పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దేవరపల్లి రవణయ్య, ఏలూరి శ్రీనివాసరావు, ముత్తన పోతురాజు, బాబీ, పశుపతి ప్రసాదు, మక్కెన వరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 26)

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు కనిగిరి వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కనిగిరి వైసీపీ పార్టీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పూలమాలతో ఘన నివాళి అర్పించారు. ముందుగా పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి దద్దాల మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనము అనుభవిస్తున్న స్వాతంత్రం అని అన్నారు . మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం తో నేడు బడుగు బలహీన వర్గాల ఉన్నతికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. అలానే గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అనిందని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తూనరని అన్నారు.కూటమి ప్రభుత్వం భారత రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తుందని అన్నారు .ప్రజాస్వామ్య పరిపాలనలో ఇలాంటివి మంచివి కాదని కూటమి ప్రభుత్వం ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఆలోచన చేయాలని అన్నారు.రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,జడ్పిటిసి కస్తూర్ రెడ్డి,జడ్పిటిసి ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం,మాజీ ఏఎంసి చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు,ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, మాజీ సింగిల్ విండో చైర్మన్ సురసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కనిగిరి వార్డ్ సభ్యులు దేవకి రాజీవ్,శ్రీరామ్ సతీష్, పిసిపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రారెడ్డి, మారెళ్ళ సర్పంచి వెంకటరావు, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, పులి వెంకటేశ్వర రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిఎస్పురం మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య,హనుమంతులపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి,సర్పంచి భవనం కృష్ణారెడ్డి,హాజీపురం కన్వీనర్ చిట్యాల నాగార్జునరెడ్డి, నారాయణ,గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు, సర్పంచి దమ్ము కేశవులు, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎస్సీ నాయకులు తాతపూడి నాని, గంజి రవీంద్ర రెడ్డి,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల్ రెడ్డి,ప్రకాశం,ప్రముఖ కాంట్రాక్టర్ తూము కృష్ణారెడ్డి,వైసిపియూత్ అధ్యక్షులు రసూల్,టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతగుంట్ల కిషోర్, హెచ్ఎంపాడు నాయకులు గొబ్బిళ్ళ శీను,ప్రచార కమిటీ నాయకులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,సంగటి మహేందర్ రెడ్డి, మహిళా నాయకులు నాగమణి, షకీలా బేగం, సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.





# స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 77వ జయంతి

## - కార్యక్రమం విజయవంతం - టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు మోటుపల్లి కిషోర్ యాదవ్





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 26)

ఆంధ్రుల ముద్దుబిడ్డ, మంచినీటి ప్రదాత, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు వెన్ను దన్నుగా నిలిచి ప్రకాశం జిల్లాలోనే గాక యావత్తు రాష్ట్రంలో గొప్ప పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడు అయిన స్వర్గీయ మాజీ పార్లమెంటు సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి 77వ జయంతి కార్యక్రమం ఆయన అభిమానుల సమక్షంలో కోలా హాలముగా విజయవంతంగా నిర్వహించారు. స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రస్తుతం మన ముందు లేకపోయినప్పటికీ కూడా ఆయన చేసిన గొప్ప సేవ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు నిత్యం గుర్తుకు వస్తూనే ఉంటాయని సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ నివాసి యాదవ ప్రముఖుడు మోటుపల్లి కిషోర్ యాదవ్ మంగళవారం నాడు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మోటుపల్లి కిషోర్ యాదవ్ మాట్లాడుతూ స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి మనమడు మాగుంట సుబ్బరామిరెడ్డి మంగళవారం ఆయన ప్రకాశం జిల్లాలో అడుగు పెట్టారు. ప్రధానంగా మోటుపల్లి కిషోర్ యాదవ్ సమక్షంలో మాగుంట సుబ్బరామిరెడ్డి మనుమడు మాగుంట సుబ్బరామిరెడ్డి తన తాతకి ఆయన మెడలో గజమాల వేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాగుంట సుబ్బరామిరెడ్డి మనుమడు మాగుంట సుబ్బరామిరెడ్డి స్వయంగా మోటుపల్లి కిషోర్ యాదవుని పిలిపించుకొని జన్మదిన వేడుకల్లో ఘనంగా పాల్గొన్నారు. తాత చేసిన ప్రకాశం జిల్లాకు సేవా కార్యక్రమాలు ఎప్పటికీ మర్చిపోలేమని ఆయన బాటలోనే ఆయన మనుమడు మాగుంట సుబ్బారామిరెడ్డి కుటుంబాన్ని ప్రకాశం జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ఆనాటి నుంచి ఈరోజు వరకు ఎంతో ప్రేమ ఆప్యాయత ఆదరణతో అక్కున చేర్చుకొని ప్రేమాభిమానాలు చూపిస్తున్న మీ త్యాగాలు మా కుటుంబం ఎప్పటికీ మర్చిపోలేదని మాగుంట సుబ్బారామిరెడ్డి మంగళవారం నాడు ప్రకాశించిన ప్రజానీకాన్ని ఉద్దేశించి అన్నారు. అనంతరం టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు మాగుంట కుటుంబానికి నమ్మినబంటు మాగుంట రాఘవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి ,మోటుపల్లి ,మాగుంట సుబ్బరామిరెడ్డి వారి కుటుంబ సభ్యుల అడుగుజాడల్లో నడుచుకుంటున్న మోటుపల్లి కిషోర్ యాదవ్ ఆనాటి నుంచి ఈనాటి వరకు వారి కుటుంబ సభ్యులు వెంటే మోటుపల్లి కిషోర్ యాదవ్ ఆ కుటుంబానికి నమ్మిన బంటుగా కొనసాగుతున్నాడని, అన్ని వర్గాల ప్రజలు చెప్పుకుంటున్నారు, ఏది ఏమైనాప్పటికీ స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 77 వ జన్మదిన వేడుకలు ఘనంగా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాగుంట అభిమానులతో పాటు వారి కుటుంబానికి నమ్మిన బంటు లాగా ఉన్న మోటుపల్లి కిషోర్ యాదవ్ , టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు ఆయన వెంట ముళ్ళపూడి సత్యనారాయణ ఆలియాస్ సత్యా కూడా పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు మత్తు పదార్థాల పై అవగాహన కల్పించిన ఎస్ఐ





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 26)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం మండలం తురిమెళ్ల గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు, ఆల్కహాల్, గంజాయి, మహిళల పట్ల దౌర్జన్యాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాల గురించి కంభం ఎస్సై నరసింహారావు కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంభం ఎస్సై మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, విద్యార్థులు గంజాయి ఆల్కహాల్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మైనర్ బాలురు ఎవరు కూడా ద్విచక్ర వాహనాలతో రోడ్లపైకి రావద్దని, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, మహిళలు విద్యార్థినిలు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని,మీకు ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని, మీరందరూ బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు నగరంలో కుండ పోత వర్షం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 26)

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో నెల్లూరు నగరంలోని కొండపూత వర్షం కురుస్తోంది. ఈ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై వర్షపానీరు చేరడంతో పాదచారులు, వాహనోదకారులు రాకపోకల సాయం చేయడానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నెల్లూరు పట్టణానికి సంబంధించి వేదయపాలెం, పడారుపల్లి, పొదలకూరు రోడ్డు, కొండాయపాలెం, బుజ్జి బుజ్జి నెల్లూరు, కొత్తూరు తదితర ప్రాంతాల్లో రోడ్లంతా జలమయమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

# విద్యార్థులు మాక్ పార్లమెంటరీ సమావేశ అద్భుత ప్రదర్శన





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ కె శివ నాగేశ్వరావు ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగ రూపకర్తలకు, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మోక్ పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. మోక్ పార్లమెంటులో విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంతో పాల్గొని వాడి వేడి చర్చలతో ఎంతో అద్భుతంగా నిర్వహించడం జరిగింది. పార్లమెంట్‌లో జరిగే ప్రజానాయకులు దేశం కోసం చర్చించుకునే విధానాన్ని విద్యార్థినిలు ఎంతో అద్భుతంగా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కె శివనాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వి వాసు, టి నరసింహారావు, ఓ ఆదిశేషయ్య, వి సుధాకర్ బాబు, వై శ్రీనివాసరావు, కే నాగేశ్వరావు, ఆర్ ఫణిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మనువాదుల ప్రమాదం నుండి లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



## ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)**

మనువాదులు, మతోన్మాదుల ప్రమాదం నుండి లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటం ముందు రాజ్యాంగ పీఠికను చదువుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి సాగిద్దామని ప్రతిజ్ఞ చేశారు. పరాయి పాలన పోయి దేశాన్ని ఎలా నడిపించాలో రూపుదిద్దు కుంటున్న క్రమంలో రూపొందిన రాజ్యాంగం దేశంలోని అనేక అంశాలను పరిగణలోకి తీసుకున్నదని అన్నారు. కులాలు మతాలు జాతులు ప్రాంతాలకు అతీతంగా స్వాతంత్రం కోసం పోరాడిన అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పించే విధంగా రాజ్యాంగం రూపొందించబడిందని ఆమె అన్నారు ప్రత్యేకంగా సమానత్వాన్ని లౌకిక తత్వాన్ని సార్వభౌమత్వాన్ని తన ప్రాధాన్యత అంశాలుగా రాజ్యాంగం సూచించిందని అన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు అనేక హక్కులు చట్టాలు రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. ఆస్తి హక్కు కావాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన మెటర్నటీ లీవులు కావాలని, 8 గంటల పని దినం అమలు జరగాలని, విద్యా ఉపాధి పరిపాలన అలాంటి అంశాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని అన్నారు. అంత ప్రాధాన్యత కలిగిన రాజ్యాంగం మోడీ అధికారంలోకి వచ్చాక మనువాదుల చరలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. లౌకిక రాజ్యాంగాన్ని అంతముందించి మనువాదాన్నే రాజ్యాంగంగా నడపాలని మోడీ ఆలోచిస్తున్నారని అన్నారు. మనుధర్మ శాస్త్రం స్త్రీలను వంటింటికే పరిమితం కావాలని, చదువుకోరాదని, వితంతువులు పునర్వివాహాలు చేసుకోకూడదని, బాల్య వివాహాలు జరగాలని ఇలాంటి అనేక సనాతన సాంప్రదాయాలతో నిండి ఉన్నదని అన్నారు. సమానత్వం, లౌకిక తత్వాన్ని బోధించే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ ఆనాడే రాజ్యాంగ సభలో వ్యతిరేకి చెందని ఈరోజు వారికి అనుకూలమైన వాళ్ళ అధికారంలో ఉన్నందున అంబేద్కర్ ఆలోచన విధానాన్ని తుంగలో తొక్కే చర్యలకు పాల్పడుతుందని అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మనువాదుల దుష్టయత్నాలు అడ్డుకునే విధంగా ఉద్యమాలు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులు గోవిందమ్మ, జి ఆదిలక్ష్మి, నాయకులు కె.రాజేశ్వరి,బి. పెద్ద గోవిందమ్మ,జి. కళ్యాణి, యస్.డి.అమిరున్నీస్సా పాల్గొన్నారు.

## మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

**26, 27 తేదీలలో అద్దంకి బస్టాండ్ సమీపంలో ద్వాక్రా ఉత్పత్తుల అమ్మకాలకు సిద్ధం పీడీ మెప్మా**

**అర్బన్ మార్కెట్ ప్రారంభించిన మెప్మా పీడీ తేళ్ల రవికుమార్**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)**

మెప్మా, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు, అమ్మకాలను విస్తృత పరిచేందుకు తేది 26, 27 నవంబర్ రెండు రోజులు స్థానిక అద్దంకి బస్ట్ స్టాండ్, బాపూజీ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా, సోనో విజన్ ముందు రోడ్ ప్రక్కన మెప్మా అర్బన్ మార్కెట్ నిర్వహించడం జరుగుతుంది. తేది 26 మరియు 27, ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొనసాగుతుంది. ఇందులో ద్వాక్రా ఉత్పత్తులను కథ, వస్త్ర, ఆభరణ, ఆహా అని నాలుగు రకాలుగా వర్గీకరించి నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం జరుగుతుంది. కావున ఒంగోలు నగర ప్రజలు మెప్మా అర్బన్ మార్కెట్ ను దర్శించాలని, కొనుగోలు చేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల. రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల . రవి కుమార్‌తో పాటు టీఈ బీవీ ఫణి కుమారి, టీఈ ఎన్.జయ కుమార్, టీఈ కె.రాణి, టీఈ డి.సంతోష్ కుమార్, సిటీ మిషన్ మేనేజర్ జి.కల్పన , ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ద్వాక్రా ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ ఏ మురళి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)**

ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ ఏ మురళి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజ్యాంగం యొక్క సిద్ధాంతాలను వ్యాప్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా**

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)**

రాజ్యాంగం యొక్క సిద్ధాంతాలను వ్యాప్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షైక్ సైదా అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడమంటే అంత సులువు కాదని, దానిని బిఆర్ అంబేద్కర్ సులభతరం చేసేసారని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచనలు, ఆలోచనలను వ్యాప్తి చేయడానికి మనమందరం కృషి చేయాలని సైదా పిలుపునిచ్చారు. పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారని, తన జీవితాన్ని ధారపోశారని, ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుందని సైదా అన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని సైదా విమర్శించారు. భారత రాజ్యాంగం అత్యున్నత శాసనం అని, దానిపట్ల అవగాహన పెంపొందించు కొని, యూత్ రాజకీయాల్లో రాణించాలని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఇప్పటికీ భారతదేశం ప్రజాస్వామ్య దేశం కాదు మన కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి, సంతనూతలపాడు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు శ్రీ కైపు వెంకటకృష్ణారెడ్డి, పాలపర్తి విజేష రాజ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడబలిమీ వెంకటేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, పయనం మధు, శ్రీనివాసరాజు, అంకబాబు, ప్రసాద్, వలి, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

**మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్**



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 26)**

ప్రపంచదేశాల్లో భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని, భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి పురపాలకసంఘము కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ , న్యాయకోవిదులు,రాజ్యాంగనిపుణులు, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యమని అన్నారు. మునిసిపల్ కమీషనర్ డానియల్ జోసఫ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వమని, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవితాన్ని మనం అందరం ఆదర్శంగా తీసుకోవాలని వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని, భవిష్యత్ తరాలు భారత స్వాతంత్ర్య ఉద్యమ పోరాటం మరియు రాజ్యాంగం యొక్క ఆవశ్యకతలను గుర్తించి వాటి నుండి స్ఫూర్తి పొంది ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, ఏ.ఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్ సిబ్బంది ప్రదీప్, పూర్ణిమ, వెంకటేష్, చెన్నకేశవులు, మెప్మా టి.ఎం.సి రఘు, మునిసిపల్, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)**

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రోజున కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని, దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని, ప్రాథమిక విధులు, హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి బాధ్యతగల పౌరులుగా ఈ సమాజంలో మెలగాలని ఆకాంక్షించారు. అలానే విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తతో మెలగాలని పాఠశాల స్థాయి నుంచి దేశభక్తి రాజ్యాంగం పట్ల అవగాహన అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల,ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి ,జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలి

**ఉలవపాడు మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి**

**ఉలవపాడు హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)**

ఉలవపాడు మండలం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మండల స్థాయిలో, పంచాయతీల్లో ఉన్న నిధుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు , తాగునీటి నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.. ఇప్పటికే మొదలు పెట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలని చెప్పారు.. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన చోట నూతన సిసి రోడ్లు మరియు కాలువలు, స్మశానవాటికల అభివృద్ధికి అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పంచాయతీలో ఉన్న ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సొంత స్థలము కలిగి ఇల్లు లేని ప్రజలు పీఎంఏవై స్కీం ద్వారా మీయొక్క గ్రామ సచివాలయము నందు పేరు నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం మండల కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఉలవపాడు సి.హెచ్. సి హాస్పిటల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.. సీజనల్ వ్యాధులు కాలం కావున ప్రజలకు ఎటువంటి అసౌకర్యము లేకుండా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, ఎమ్మార్వో లావణ్య ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు బిజెపి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కందుల ఆదేశంతో డీప్‌బోరుకు మరమ్మతులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 26)**

పొదిలి 3వ వార్డు ఓబుల్ శెట్టి వారి వీధిలో డీప్ బోర్ మోటార్ చెడిపోవటంతో స్థానిక టీడీపీ నాయకులు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి విషయం తెలియజేశారు. వెంటనే పొదిలి మున్సిపల్ కమిషనర్‌కి డీప్ బోర్ మర్మతులు చేయాలనీ అదేశించడంతో ఈరోజు మున్సిపల్ సిబ్బంది మోటార్ రిపేర్ చేశారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యేకి హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, బండి వెంకట్రావు, బండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ స్వర్ణోత్సవ మహాసభలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)

ఈ నెల 24, 25తేదీలలో ఒంగోలులోని టిటిడి కళ్యాణ మండపంలో యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ స్వర్ణోత్సవ మహాసభలు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ వీరారెడ్డి అధ్యక్షతన ఘనంగా రెండు రోజులు జరిగాయి. రెండవ రోజు జరిగిన స్వర్ణోత్సవ సంబరాలలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు ఎన్నికలను పర్యవేక్షించినారు. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు పాల్గొని ఎన్నికలను దిగ్విజయంగా పూర్తి చేశారు. యుటిఎఫ్ ప్రకాశం జిల్లా సంవత్సర మహాసభలలో ఈ క్రింది తీర్మానాలను ప్రవేశపెట్టినారు. 12వ పిఆర్సి కమిటీని నియమించాలని ,పెండింగ్లో ఉన్న పి ఆర్ సి డి ఏ బకాయి మంజూరు చేయాలి, జిపిఎస్ ను కాలయాపన చేయకుండా వెంటనే రద్దు చేయాలి, అమ్మకు వందనం ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే వర్తింపచేయాలని, తెలుగు ఇంగ్లీష్ మీడియం లను సమాంతర మీడియంగా ఉంచాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ఎం పోస్టు కేటాయించాలని, యాప్స్ నిర్వహణ ఎం ఆర్ సి మాత్రమే నిర్వహించాలని, ఎయిడెడ్ టీచర్స్ కు హెల్త్ కార్డ్స్ వెంటనే మంజూరు చేయాలని, మున్సిపాలిటీ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని, జీవో నెంబర్ 117రద్దు చేసి మూడు నాలుగు ఐదు తరగతులను ప్రాథమిక పాఠశాలలో ఉంచాలని, విద్యా హక్కు చట్టాన్ని సంపూర్ణంగా అమలు జరపాలని ,హెల్త్ కార్డ్స్ ద్వారా నాణ్యమైన వైద్యం అందించాలని, మహిళా ఉపాధ్యాయులకు వేతనంతో కూడిన రెండు సంవత్సరాల చైల్డ్ కేర్ లీవ్ ను ఇవ్వాలని, జెడ్పి కార్యాలయంలో సమస్యలు పరిష్కరించాలని, నెలల తరబడి చెల్లింపునకు నోచుకోని పీఎఫ్ క్లోజలను వడ్డీతో చెల్లించాలని, పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా మున్సిపల్ పాఠశాలలో నూతనంగా స్థాపించాలని మొదలగు తీర్మానాలను ప్రవేశపెట్టినారు. జిల్లా ఆఫీస్ బేరెర్స్, స్టేట్ కౌన్సిలర్, ఆడిట్ కమిటీ మెంబర్స్, ఫ్యామిలీ వెల్ఫేర్ స్కీమ్ డైరెక్టర్స్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పలు తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం





**జిల్లా ఆఫీస్ బేరర్స్ :** జిల్లా గౌరవ అధ్యక్షులు : ఎస్ రవి, జిల్లా అధ్యక్షులు : షేక్ అబ్దుల్ హై, జిల్లా సహాధ్యక్షులు : ఐవి రామిరెడ్డి, జిల్లా సహాధ్యక్షురాలు : జి ఉమామహేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు, జిల్లా కోశాధికారి : ఎన్ చిన్న స్వామి జిల్లాకార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, ఎం బాలరాజు, బి శ్రీరాములు, టి రాజశేఖర్, పి బాల వెంకటేశ్వర్లు, బి బాబు నాయక్, ఏ సురేష్, టి రమణారెడ్డి, కె వెంకయ్య, ఏ పోతులూరయ్య, ఎం సత్యనారాయణరెడ్డి, మీనిగ శీను, పి వెంకటేశ్వర్లు, సిహెచ్ ప్రభాకరరెడ్డి, ఎం సంధ్యారాణి. రాష్ట్ర కౌన్సిలర్స్ షేక్ అబ్దుల్ హై, డి వీరాంజనేయులు, ఓవి వీరారెడ్డి, పి రాజ సులోచన, ఎస్ ఉమామహేశ్వరి, బివి నరసింహారావు, ఎస్‌కె ఖాజా రహంతుల్లా, జి కోటేశ్వరరావు, జె కేశవరాజు, పి రమణారెడ్డి జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు యం రాము (కన్వీనర్), యస్.శ్రీనివాసులు, బి బుజ్జిబాబు, టి వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాసరెడ్డి, పి చలమయ్య, వి ఆనంద కుమార్, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు 16 మంది ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్ నారాయణ, ఎం వీరయ్య, ఎం మల్లికార్జునరావు, కె వెంకటేశ్వర్లు, బి మాధవరావు, ఎస్ గోపి, సిహెచ్ వేమయ్య, కె చలమారెడ్డి, వి కాశిరెడ్డి, బి సురేష్ బాబు, వై పాపయ్య, జి విజయ్ కుమార్, ఈ రోశయ్య, ఆర్ గురవయ్య, జి రామారావు, సిహెచ్ ఉమామహేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కట్నం తీసుకున్నా... ఇచ్చినా నేరమే

### మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె భరత్ చంద్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 26)

కట్నం తీసుకున్న ఇచ్చినా నేరమేనని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి కె భరత్ చంద్ర అన్నారు. మంగళవారం రాజ్యాంగం దినోత్సవం, వరకట్నం వ్యతిరేక దినోత్సవం, న్యాయ దినోత్సవం పురస్కరించుకొని కనిగిరి పట్టణం లోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక గొప్ప గ్రంధమని, రాజ్యాంగం ముఖ్య ఉద్దేశ్యం సమానత్వమని, ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలన్నారు. కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతీ పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత పై వివరించారు. న్యాయాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరపై ఉన్నదని అన్నారు. రాజ్యాంగ పీఠకపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బాలికా విద్యా,వరకట్నం నిషేధ చట్టం,న్యాయ సేవలపై అవగాహన కలిగించారు. కట్నం ఇవ్వబోమని బాలికలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్,కనిగిరి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ టి శ్రీరామ్,న్యాయవాది పాశం పిచ్చయ్య,,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,కోర్టు సిబ్బంది,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్ నవ కుమార్ పాల్గొన్నారు.

# పొదిలిలో అంబేడ్కర్ విగ్రహానికి ఘన నివాళి








(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 26)

దేశ రాజ్యాంగాన్ని ఆమోదించబడిన 75వ సంవత్సరం అయిన సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఎబియం పాఠశాల దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. భారత రాజ్యాంగ రూపకర్త, భారత రత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని స్మరించుకుంటూ భారత దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శామ్యూల్, వేల్పుల సురేష్ మాదిగ, ముక్కర కిరణ్, బూదాల బెంజిమెన్, బూదాల జాన్ ప్రకాష్, కారటపు అశోక్, కిన్నెర ప్రేమ్, అదిములపు రవి, నాగులు, పులుకూరి అమృత్ రాజ్, తాళ్లూరి దివాకర్, తంగిరాల ఆఫీరస్, తంగిరాల కిరణ్, బలసాని జద్యూన్, గౌడిపేరి దాసు, కరటపు ఐజాక్, తదితరులు పాల్గొన్నారు.

# 29నుండి ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స పో

## రాష్ట్ర చాంబర్ ఆఫ్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ వెల్లడి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 26)

ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ నుండి29, డిసెంబర్ 1వ తేదీ వరకు విజయవాడలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ లో ఎపి ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్ పో 2024’ని నిర్వహిస్తున్నట్లు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఒమ్మిన సతీష్ తెలిపారు. మంగళవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ బండ్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్స్పో నవంబర్ 29వ తేదీ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరుగుతుందన్నారు. ఎక్స్‌పో ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు డిసెంబర్ 1 వ తేదీన జరిగే వేడుకలకు హాజరవుతారు. వివిధ శాఖలకు సంబంధించిన మంత్రులు, ప్రధాన కార్యదర్శులు కూడా పాల్గొంటారు. బిజినెస్ ఎక్స్ పో యొక్క ఉద్దేశ్యం దాని ప్రత్యేక బహుళ-రంగాల ప్రాతినిధ్యం ఎక్స్పోకు విశేష స్పందన లభిస్తుంది అన్నారు. ఈ సెమినార్లో ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు నెక్సజెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సబిఐ కుమార్ పంప్స్, ఏం గ్రీన్ అమ్మోనియా ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ ఎల్ వి గ్రూప్, కృష్ణ మిల్క్ యూనియన్, శ్రీ సిటీ, కాంటినెంటల్ కాఫీ 10-12 ఈ ఈవెంట్ కు మద్దతునిచ్చేందుకు, స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చాయన్నారు. ఇతర 12 ప్రముఖ సంస్థలు బిజినెస్ ఎక్స్ పోకు తమ మద్దతును అందించాయన్నారు.. ఎక్సపో 3 రోజుల పాటు షెడ్యూల్ చేయబడింది. వినూత్న స్థానిక ఉత్పత్తులను హైలైట్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ యొక్క అవకాశాలు ప్రదర్శించడం ఎక్స్పో యొక్క లక్ష్యం అన్నారు. ఎక్స్పో జరిగే 3 రోజులూ సెమినార్లు నిర్వహిస్తున్నాం. ఈ సెమినార్లు వివిధ రంగాలలో లోతైన చర్చలు, విజ్ఞానాన్ని పంచుకోవడం కోసం నిర్వహించబడుతుందన్నారు. ఈ సమావేశంలో కొండ శేఖర్ రెడ్డి, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి వ్యక్తి బాధ్యత




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 26)

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత భారత పౌరులు పైన ఉందని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాలగురయ్య, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మాలల రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్ ప్రముఖ న్యాయవాది యర్రజాల బాల నారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాప బత్తిని నారయ్య, మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదులో కోటపాటి రమణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతుందని దీనిని ప్రజాస్వామ్యక వాదులు దేశ పౌరులు రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని మనుధర్మం పేరుతో రాజ్యాంగం పై దాడి జరుగుతుందని దీనిని వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య ఎంపీటీసీ పాపపతి నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి కొండ చిన్నయ్య, లింగం గుంట్ల కేశవులు, దార కొండయ్య, దార నాగార్జున, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సహాయ కార్యదర్శి దమ్ము శ్రీను, జొన్నలగడ్డ పరుశురాం, ధర్మేంద్ర, నారాయణ, రాయుడు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)

మండల కేంద్రంమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో మంగళవారం నవభారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్వతంత్ర భారత దేశానికి అందించిన లిఖితపూర్వక రాజ్యాంగం ఆమోదించిన రోజు సందర్భంగా గ్రంధాలయ పాలకుడు డి కోటేశ్వరరావు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన భారతదేశ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటుందని దీన్నే సం విధాన్ దివస్ అని కూడా అంటారని 1950 జనవరి 26 నుంచి భారత్ లో రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. భారత రాజ్యాంగం ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షుడుగా వ్యవహరించారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాలకుడు డి కోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాలను తనిఖీ చేసిన ఎంఈవో 2 శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 26)

స్థానిక ఆది ఆంధ్ర ప్రాథమిక పాఠశాలలో డొక్కా.సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాలను మండల విద్యాశాఖాధికారి 2 టి శ్రీనివాసులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనాల రుచి, నాణ్యతలను పరిశీలించి, వంట నిర్వాహకులకు సూచనలు చేశారు. రికార్డులను పరిశీలించి, బియ్యం, చిక్కీ, గుడ్లు వాస్తవ నిల్వలను, రికార్డులలో నమోదైన వివరాలతో సరిపోల్చుకున్నారు. మధ్యాహ్న భోజనాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రతా అంశాలపై వంట నిర్వాహకులు, ఉపాధ్యాయ బృందంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 26)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్. సుధారాణి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ 125వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 2015వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన రాజ్యంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. భారత రాజ్యాంగ విశిష్టతను, స్వేచ్ఛ, సమానత్వ, సౌభ్రాతృత్వాలతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించే ఆశయంతో రాజ్యాంగం ఏర్పాటు చేయడం జరిగినదని పేర్కొన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఏ. ముని శంకర స్వామి మాట్లాడుతూ రాజ్యాంగ రచన బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కమిటీ అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి రాజ్యాంగాన్ని పూర్తిచేశారని, దానిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ మాణిక్‌రావు విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశానికి విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు హాజరయ్యారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సమస్యలు పరిష్కరించలేని వారికి పాలించే హక్కు లేదు



## కేంద్రం, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు పరిష్కారం ఎప్పుడు
## కార్పొరేట్లకు ఊడిగమే తప్ప ప్రజా సమస్యలు పట్టవా
## ఖబర్దార్ అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక జారీ చేసిన వక్తలు








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)**

సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాలకు పాలించే హక్కు లేదని పలువురు వక్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులకు, దేశంలోని రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలపై నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా ,ట్రేడ్ యూనియన్ ఐక్యవేదిక,వ్యవసాయ కార్మిక,వృత్తి, సామాజిక సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం మహా ధర్నా నిర్వహించారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం ( మల్లయ్య లింగం భవనం ) జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి, ఏపీ రైతు సంఘం ( ఎల్బీజీ భవన్ ) జిల్లా అధ్యక్షులు జుజ్జురి జయంతి బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కే నాంచార్లు, ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుందూరి రంగారావు ను ప్రారంభించి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు, దేశంలోని రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని దశమెత్తారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా 500 జిల్లాలలో సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్స్ ఐక్యవేదిక, ప్రజా సంఘాలు, వృత్తి సంఘాల ఆధ్వర్యంలో దేశ ప్రజలు అత్యంత పవిత్ర దినంగా పాటించే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దేశ వ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమాలలో రైతాంగం తో పాటుగా, కార్మికులు, యువకులు, విద్యార్థులు, ఆదివాసీలు, వృత్తిదారులు, పట్టణపేదలు, పట్టణ మధ్యతరగతి ప్రజలు, పట్టణ ప్రైవేట్ ఉద్యోగులను కలుపుకొని నిర్వహించడం జరుగుతుందన్నారు. 81 కోట్ల మంది పేదల జాతీయ సంపద మూడు శాతం మాత్రమే ఉందన్నారు. జాతీ ఆదాయం 13 శాతంగా ఉందన్నారు. అయితే జిఎస్టి ద్వారా పన్నుల రూపంలో వీరి నుండి జమ అవుతున్నది 64 శాతం అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి అత్యంత ఆప్తులైన ఆదాని, అంబానీ వంటి 21 మంది కార్పొరేట్ సంపన్నుల చేతిలో 57 శాతం సంపద ఉందన్నారు. వారి తలసరి ఆదాయం 53% గా ఉందన్నారు. అయితే





వీరు నుండి జిఎస్టి రూపంలో పన్నులు చెల్లిస్తుంది కేవలం మూడు శాతమే అన్నారు.మోడీ ప్రధానిగా పనిచేసిన పది సంవత్సరాల కాలంలో ముఖేష్ అంబానీ ఆస్తులు రూ. 1.42 లక్షల కోట్ల నుండి 18 రెట్లు పెరిగి రూ. 25.75 లక్షల కోట్లకు చేరింది అన్నారు. అలాగే గౌతమ్ అదాని ఆస్తులు రూ. 43,300 కోట్ల నుండి 35 గేట్లు పెరిగి నేటికీ రూ. 15 లక్షల 44 వేల కోట్లకు చేరిందన్నారు. అయితే రైతాంగానికి ఇచ్చిన హామీ 2024కి రెట్టింపు ఆదాయం మాత్రం దరిదాపుల్లో కనిపించడం లేదన్నారు. ఇటువంటి ప్రధాని మనకి అవసరమా అన్నారు. రాజ్యాంగం ప్రకారం సంపన్నులపై పన్నులు వేసి దేశంలోని ప్రజానీకానికి నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా దేశ ప్రజల సంపదను, జాతీయ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యక్తులు ఒక్క నిమిషం కూడా దేశాన్ని పరిపాలించే అధికారం లేదన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు సరైన మద్దతు ధరలు లేనందున దేశంలోని రైతాంగానికి ఏటా సుమారు రూ. మూడు లక్షల కోట్ల మీద నష్టం వాటిల్లుతుందని పలు నివేదికల పేర్కొన్న నేపథ్యంలో డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ రైతు కమిషన్ సిఫార్సుల మేరకు సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50% కలిపి (సి 2ం50) చట్టబద్ధ ఎం ఎస్ పి లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటస్వామి మాట్లాడుతూ రైతు ఆత్మహత్యల నివారణకు కేరళ రాష్ట్రంలో వలె రైతు రుణ ఉపశమన చట్టంలో పార్లమెంటులో ఆమోదించి అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ. 20 వేలు పింఛన్ సౌకర్యం వర్తింప చేయాలన్నారు.అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు రూ. 14.65 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన తీరుగా ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, ధరల పతనం, రుణ భారంల వలన లక్షలాదిమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఒక పర్యాయం పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ రైతులు, పేదల పాలిట ఉరితాడు కాగల వ్యవసాయ విద్యుత్ నీటి మోటర్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కె నాంచార్లు మాట్లాడుతూ అటవీ హక్కుల పరిరక్షణ చట్టమునకు సవరణ చట్టం 2023 ను ఉపసంహరించుకోవాలని, ఆదివాసీలు, అటవీ నివాసుల హక్కులను పరిరక్షించాలన్నారు. అటవీ సంపదను, వనరులను పరిరక్షిస్తున్న ఆదివాసీలు, షెడ్యూల్డ్ ట్రైబ్స్ ప్రజలపై ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి, రోజువారి వేతనం రూ. 600 ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలలో చట్టంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం,నెల్లూరు, కడప ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టును ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలని, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కాలువల పనులు, సొరంగాల నిర్మాణానికి తక్షణమే రెండు వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దశాబ్దాల పాటు సంఘటిత శక్తితో కార్మిక లోకం సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల నాలుగు లేబర్ కోట్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటేనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ మోహన్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు నిమ్జ్ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం విజయ మాట్లాడుతూ మగవారితో పాటు సమానంగా మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రమాదేవి మాట్లాడుతూ కుటుంబాలను నాశనం చేస్తున్న మద్యాన్ని నిషేధించాలని అన్నారు. పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి మంజుల మాట్లాడుతూ రోజురోజుకీ దేశంలో మహిళలపై పెరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, దాడులను నివారించేందుకు ప్రత్యేక చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని ఎర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, కొండేపి, సింగరాయకొండ, పొదిలి, నాగులుప్పలపాడు, టంగుటూరు, సంతనూతలపాడు, చీమకుర్తి, కొనకనమిట్ల, మర్రిపూడి,త్రిపురాంతకం, మద్దిపాడు, ఒంగోలు రూరల్, కొత్తపట్నం మండలాల నుండి రైతాంగం, కార్మికులు, మహిళలు అనేక వందల మంది పాల్గొని జయప్రదం చేశారు. ధర్నా అనంతరం డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు అందజేయాలని కోరుతూ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా కళామండలి రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి దేశింగరావు, శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి నాయకులు ఉబ్బా కోటేశ్వరరావు, అభ్యుదయ గీతాలు ఆలకించగా, అరుణోదయ చొప్పర జాలన్న ఆధ్వర్యంలో దేశంలోని రైతాంగ దుస్థితిని తెలియజేస్తూ ఏర్పాటుచేసిన దృశ్య రూపం ప్రజలను బాగా ఆకట్టుకుంది. ఈ మహా ధర్నా కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె మాబు, వి. బాలకోటయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, పి. ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి బి పద్మ, సిఐటియు నాయకులు కాలం సుబ్బారావు, రమేష్, గిరిజన సంఘం నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, కేఎంపిఎస్ నాయకులు జార్జి, నరసింహారావు, రచయిత పిన్నిక శ్రీనివాసరావు, కార్మిక సంఘం నాయకులు శివరాం, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ప్రతి పౌరుడు మన రాజ్యాంగం గొప్పదనం తెలుసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఒంగోలు నగరంలోని హెచ్‌సిఎం సెంటర్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ తో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ రోజు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించి, దాని గొప్పదనం ప్రతి ఒక్కరికీ తెలియాలన్న ఉద్దేశంతో 2015 నుంచి నవంబరు 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతీఏటా ఘనంగా నిర్వహించడం



జరుగుతోందని చెప్పారు. ప్రతి పౌరుడు మన రాజ్యాంగం యొక్క గొప్పదనాన్ని తెలుసుకోవడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ, 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపింది. అందుకే నవంబర్ 26న ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేసి, భారత రాజ్యాంగాన్ని రూపొందించి, అందరికీ ప్రేరణగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను



స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం నగరంలోని కొలాస్ సెంటర్ లో గల డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, నగర మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వర రావు, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు నీలం నాగేంద్ర, బిల్లా చెన్నయ్య, బిల్లా వసంతయ్య, గంటా సుబ్బారావు, దారా అంజయ్య, కాకుమాని రవి, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న సెమీ క్రిస్మస్ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 26)

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డిసెంబర్ 7న యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ సంఘం నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 26)

యర్రగొండపాలెంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చేదురి కన్నా , ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ జబిబుల్లా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్‌కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కిషోర్, తిమోతి, యుగంధర్, కోటి, డాక్టర్ చిన్నబాబు, చేదురి గంగయ్య , తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో రచించబడిన రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు ఉల్లంఘనకు గురికాకుండా తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగిన ప్రభుత్వం వెంటనే ప్రతిస్పందించాలని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

# గొబ్బూరు రైతు సేవ కేంద్రం, రైతుల పొలాల్లో పొలం పిలుస్తుంది



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 26)

మండల వ్యవసాయ అధికారిని ఆధ్వర్యంలో గొబ్బూరు రైతు సేవ కేంద్రం, రైతుల పొలాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారితో పాటుగా వ్యవసాయ విస్తరణ అధికారి వారు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కంది పంట గురించి మాట్లాడుతూ కంది పంటలలో మేలైన రకాలు, పురుగులు తెగులు నివారణ చర్యలు తెలిపారు. అదేవిధంగా గొబ్బురు గ్రామంలోని కంది పొలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి రైతులతో మాట్లాడుతూ కంది పంటలలో మారుకా మచ్చల పురుగు పూత మరియు కాయ ఏర్పడే సమయంలో ఉదృత ఎక్కువగా ఉండి దిగుబడిని తగ్గిస్తుంది.

**మారుకా మచ్చల పురుగు :**

ఈ పురుగునే మన వాడుకో భాషలలో పూత పురుగు పురుగు లేదా బూజు పురుగు అని కూడా పిలుస్తూ ఉంటాము పూత ప్రారంభ దశలలో ఐదు శాతం వేపగింజల కషాయం లేదా వేప నూనెను ఖచ్చితంగా పిచికారి చేసుకోవాలని దీనివలన రెక్కల పురుగులు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చు పిల్ల పురుగులు కనిపిస్తే నోవల్యూరన్ 1ఎంఎల్ లేదా తయోడికర్బ్ ఒక గ్రామ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.

# సాకేష్‌రెడ్డికి తోడుగా ఉంటాం

## వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 26)

టిడిపి నాయకుల చేతిలో దాడికి గురైన వైసిపి యువజన విభాగం నాయకులు పిసాకేష్ రెడ్డిని వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి పరామర్శించి ధైర్యం చెప్పి తోడుగా ఉంటామని వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు రాంజీ నగర్ పుట్ట వీధిలో వైసీపీ యువజన విభాగం నాయకులు పి సాకేష్‌రెడ్డి నివాసానికి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నగర వైసీపీ నాయకులతో కలిసి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా దాడికి సంబంధించిన వివరాలను వారు సాకేష్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సాకేష్ రెడ్డి పై జరిగిన దాడి హేయమైన చర్య అని జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదని.. దీనిపై వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నేతలు సాకేష్ రెడ్డిని తీవ్రంగా కొట్టి విచక్షణారహితంగా గాయపరచి హత్యా యత్నానికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా ఈరోజు సాకేష్ రెడ్డి పై దాడి జరిగిందని అన్నారు. ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు జిల్లాలో ఇలాంటి దాడులు సరికాదన్నారు. అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని తెలుగుదేశం పార్టీ నేతలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. సాకేష్ రెడ్డి పై దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకునేంతవరకు .. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తే.. భవిష్యత్తులో ఆ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు వేలూరి మహేష్, కరిముల్లా, నీలి రాఘవరావు, కామాక్షి దేవి, జయలక్ష్మి, సీనియర్ నాయకులు హంజా హుస్సేనీ, మల్లి నిర్మల, కోటేశ్వర రెడ్డి, మున్వర్, రఘు, మా బాషా, కిషన్, మహేష్, సందాని, యస్దాని,శేషసాయి తదితరులు పాల్గొన్నారు.





# జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 26)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ఆధ్యర్యంలో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు,డీన్ డాక్టర్ మస్తానయ్య భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహదారు డాక్టర్ అదిమూలపు సురేష్ తమ సందేశంలో భారతదేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, దేశ ప్రజలందరికి "రాజ్యాంగ దినోత్సవ" శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎస్సే రైటింగ్ కాంపిటీషన్‌లో విజేత లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ పీవో సురేష్ కుమార్, ఎన్‌సీసీ ఏఎన్‌వో కెప్టెన్ అనిల్ అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్స్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణలో బాధ్యతాయుతమైన సేవలందించాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 26)

రాజ్యాంగ పరిరక్షణలో బాధ్యతాయుతమైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో విభిన్న వర్గాలు, జాతులు, కులాలు, మతాలు ఉన్నప్పటికీ అందరూ ఒక్కటిగా ఉండేలా చేసే ఘనత మన రాజ్యాంగానిదేనని, భారతదేశాన్నీ అభివృద్ధి, శాంతి వైపు నడిపించుటకు అంబేద్కర్ అనేక దేశాల రాజ్యాంగాలను స్టడీ చేసి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26న ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని, భారత రాజ్యాంగ విశిష్టత, ప్రాధాన్యతను తెలుసుకునేందుకు ఇది ప్రత్యేకమైన రోజని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను అనుభవిస్తూనే, బాధ్యతలను కూడా నెరవేర్చాల్సిన అవసరం మనందరిపై ఉందని గుర్తించాలని, బంగారు భారత్ నిర్మించుటకు ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను పాటించాలని సూచించారు. భారత రాజ్యాంగంలో ఉద్యోగులకు కార్యనిర్వహణలో కీలకమైన బాధ్యత ఉందని, రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర ముఖ్యమైనదని, కావున పోలీసులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పౌరుల ప్రాథమిక, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుతమైన సేవలు అందించాలని, రాజ్యాంగాన్ని గౌరవించాలని, విధులు రాజ్యాంగ బద్ధంగా, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి పోలీసులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, డీపీవో ఏవో రామ్మోహనరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటీ కోర్ సీఐ వి సూర్యనారాయణ, ఆర్‌ఐలు రమేష్ కృష్ణన్, సీతారామిరెడ్డి, ఆర్ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.







# చేజర్ల మండలంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 26)

తహశీల్దారు వారి కార్యాలయం చేజర్ల మండలంలో భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగ నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను అంతస్తు (హోదా) లోను, అవకాశములోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను మరియు అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ఠాపూర్వకముగ తీర్మానించుకొని 26 నవంబరు 1949 న మన రాజ్యాంగపరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకొన్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామన్నారు.